నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 6, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు




## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



16లో...


### నూతన ఓటర్ లిస్ట్ ప్రకారమే

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

- ప్రతి గ్రాడ్యుయేట్ మళ్లీ ఓటు నమోదు చేసుకోవాల్సిందే
- ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం
- నేడు చివరి తేదీ.. మొరాయిస్తున్న సైట్
- ఇంకా చాలా మంది నమోదు చేసుకోని పరిస్థితి
- ప్రచారం చేయడంలో విఫలమైన అధికారులు

వివరాలు 2లో..

నల్లగొండ, ప్రభాతవార్త : కొత్త ఓటరు జాబితాతోనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. గత ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలు ప్రకటించింది. వరంగల్, ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీకి ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేసింది. చాలా మంది గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో నమోదు చేసుకుంటే సరిపోతుందనే అపోహాలో ఉన్నారు. తప్పని సరిగా ప్రతి గ్రాడుయేట్ కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనని ఎన్నికల అధికారులు స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయం అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడంలో విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు.



- సమస్యల పరిష్కారానికి చర్యలు
- నీటి ఎద్దడి నివారణపై దృష్టి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు



# గ్రామాల్లో పారిశుధ్య పనులు ..!

ప్రభాతవార్త, సూర్యాపేట : గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి సంవత్సరం పారిశుధ్య పనులు చేపట్టడం, గ్రామాలను ఆదర్శంగా తయారు చేయడంలో పాలకులు చర్యలు తీసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను చేపట్టింది. పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించింది. ఈ నెల 7 నుండి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య పనులు గ్రామాల్లో చేపట్టనున్నారు. సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పరిపాలన కొనసాగుతుంది. ఈ క్రమంలో ఎక్కడ కూడా పారిశుధ్య లోపం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది.

2వ పేజీలో...

# కెఆర్ఎండిపై చర్చకు బిఆర్ఎస్ నాయకులు సిద్ధమా...



2లో..

- రాజకీయాలంటే తెలయని వ్యక్తికి మంత్రి పదవి
- అసెంబ్లీలో అన్ని చర్చిద్దాం...
- నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్‌కు డిపాజిట్ రానివ్వం....
- సవాల్ విసిరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త: నల్లగొండలో కెసిఆర్ మీటింగ్ పెడితే మా తడాఖా చూపిస్తామని, కెసిఆర్ నల్లగొండకు ఏ ముఖం పెట్టుకొని జిల్లాకు వస్తారని వస్తే జిల్లా ప్రజలు పొలిమేర నుండే కెసిఆర్‌ను తరిమి తరిమి కొడతారని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై మండిపడ్డారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, జిల్లా ప్రజలకు కెసిఆర్ క్షమాపణ చెప్పాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కరవుకు కెసిఆర్ కారణమని పేర్కొన్నారు.

## 7న మంత్రి ఉత్తమ్ రాక

- ప్రాంతీయ వైద్యశాలలో వైద్య అధికారులతో సమీక్ష



16లో...

## కేంద్రానికి ప్రాజెక్టులను అప్పగించడం ప్రభుత్వం చేతగాని తనం

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఫైర్

ధర్మల్‌ప్లాంట్ అపుతామంటూ..

మతితప్పి మాట్లాడుతున్న కోమటిరెడ్డిని జనాలు తరిమికొడతారు..



16లో...

## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ..!

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 7న గ్రామాల్లో పనులను గుర్తించి ఆ తరువాత ఒక్కొటొక్కటిగా పనులను చేపట్టనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475,నల్లగొండ జిల్లాలో 844,భువనగిరి యాదాద్రి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను కూడా భాగస్వామ్యం చేయనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీకార్యదర్శులు, గ్రామాల్లో పర్యటించి అవసరమైన పనులను గుర్తించి చేపట్టనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు కార్యాచరణలో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో మౌళిక సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పారిశుద్ధ్య పనులు చేపట్టనున్నారు. ముఖ్యంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో భూగర్భ నీటిమట్టం అడుగు అంటింది. బోర్లు, బావుల్లో నీటి మట్టం తగ్గింది. కొన్ని గ్రామాల్లో మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకులు నిండని పరిస్థితి నెలకొంది. సదరు ఇబ్బందులను గుర్తించి మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. పనితీరును గుర్తించి అందుకు అనుగుణంగా ఉత్తమ పంచాయతీలను ఎంపిక చేసి ప్రశంసాపత్రాలను కూడా అందజేయనున్నారు. గ్రామాల్లోని అంతర్గత రహదారులను శుభ్రం చేసి గుంతలను పూడ్చనున్నారు. మురుగు కాల్వలను శుభ్రం చేసి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోనున్నారు. శిధిలమైన భవనాలను తొలగించనున్నారు. ఉపయోగంలో లేని పాడుబడ్డ బావులను, బోరు బావులను పూడ్చనున్నారు. అంగన్‌వాడీలు, మార్కెట్ స్థలాలు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, బస్టాండ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేయనున్నారు. మురుగు కాలువలో నీరు నిల్వ ఉంటే ఆయిల్‌బాల్స్ వేయనున్నారు. దోమల నివారణ మందును పిచికారి చేయనున్నారు. అన్ని గ్రామపంచాయతీల్లో శుక్రవారం డ్రైడేగా పాటించనున్నారు. ఈ మేరకు మండల స్థాయి అధికారులతో జిల్లా అధికారులు, సమావేశాలు నిర్వహించి సూచనలు, సలహాలు చేపట్టాల్సిన పనులు వివరిస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల కొరత తీవ్రంగా ఉంది. ఏ గ్రామంలో చూసినా ముగ్గురు, నలుగురుకు మించి పారిశుద్ధ్య కార్మికులు లేరు. మల్టీపర్పస్ వర్కర్స్‌గా పనిచేస్తూ నెలకు రూ.8500 వేతనం తీసుకుంటున్నారు. సక్రమంగా వేతనాలు రాకపోవడంతో ఉద్యోగాన్ని వదిలేసి ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కుంటున్నారు. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల నియామకం చేపట్టలేదు. దీంతో ఉన్న ముగ్గురు, నలుగురు కార్మికులు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలంటే భారం అవుతుంది. జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని గతంలో పలువురు సర్పంచ్‌లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోయింది. కార్మికుల కొరత నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముందుకు సాగాలంటే ఇబ్బందిగానే ఉంది. ప్రభుత్వం మాత్రం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ నెల 7, 15 వరకు కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు.

## కొత్త జాబితాతోనే..

మొదటి పేజీ తరువాయి

దీంతో ఇంకా చాలా మంది నమోదు చేసుకోలేదని తెలుస్తోంది

**మొరాయిస్తున్న సైట్..**

గత ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్క పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో ఆన్‌లైన్ నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్న పట్టభద్రులు సైట్ ఓపెన్ కావడం లేదని ఆరోపిస్తున్నారు. రెండు రోజులుగా ప్రయత్నిస్తున్నామని తెలుపుతున్నారు. అలాగే ఆఫ్‌లైన్‌లో ఎలా నమోదు చేసుకోవాలి.. ఎక్కడ ఫామ్ ఇవ్వాలని సందేహాలు పలువురు పట్టభద్రుల వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయడంలో అధికారులు విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. గడువు పెంచాలని కోరుతున్నారు.

**నేటితో ముగియనున్న గడువు**

2023 డిసెంబర్ 30వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకోవచ్చు. ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ కూడా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి, ఫారం-18 ద్వారా ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 21 వరకు పరిశీలిస్తారు. మార్చి 14 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఓటరు తుది జాబితాను ఏప్రిల్ 6వ తేదీన ప్రకటిస్తారు.

**పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో..**

2021 మార్చిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపొందారు. అయితే ఆయన ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలుపొందారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేసింది. అలాగే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు కోసం ఎన్నికల సంఘం అర్హతలను ప్రకటించింది. డిగ్రీ లేదా ఇంజనీరింగ్ డిగ్రీ లేదా అందుకు సమాన కోర్సు పూర్తి చేసి 2023 నవంబర్ 1వ తేదీ నాటికి మూడేళ్లు నిండి ఉండాలి. వీరు మాత్రమే పట్టభద్రుల ఎన్నికల ఓటు నమోదుకు అర్హులుగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇందుకు కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఉత్తమ్, పద్మావతి ఫ్లెక్సీలకు పాలాభిషేకం

### లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మరమ్మత్తులకు నిధులు మంజూరు

### రైతు బాంధవుడు ఉత్తంకుమార్ రెడ్డి

**అనంతగిరి ప్రభాతవార్త:** రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టి ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని నీటిపారుదుల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనంతగిరి మండల రైతులకు ఆపద్బాంధవుడు అయ్యాడని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ శివారులో గల ఉత్తం పద్మావతి ఎత్తిపోతల పథకానికి మరమ్మత్తుల నిమిత్తం రూ.5.30 కోట్ల నిధులు మంజూరు చేయించడంతో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఉత్తం కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి దంపతులు ఇరువురికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఆయకట్టు రైతాంగానికి చివరి భూముల వరకు నీళ్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు కూడా పూర్తికాకముందే కోట్ల రూపాయల నిధులతో రైతులకు అండగా నిలవడం గర్వించదగ్గ విషయం అన్నారు. కోట్ల రూపాయల నిధులతో ఎత్తిపోతల పథకాన్ని పునర్నిర్మాణం చేసి దానిని పూర్తిస్థాయిలో కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని ఎత్తిపోతల పథకానికి సంబంధించిన గ్రామాలలో ఒకరిని డైరెక్టర్‌గా తీసుకొని ప్రాజెక్టును నిరంతరం కాపాడుకుందాం అని పేర్కొన్నారు. మండల



పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్‌రావు, కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, వైస్ ఎంపీపీ ధరవత రామ, ఎంపీటీసీ కరిశ అనూష, గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రవి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, యూత్ అధ్యక్షులు నాగుల్ మీరా, కోదాడ కౌన్సిలర్ ప్రమీల, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నెల్లూరు వినయ్, బుర్రా నరసింహారెడ్డి, దేగ కొండయ్య, వంగవీటి రామారావు, కృష్ణ నాయక్, స్వరూప వెంకటరెడ్డి, ఈదుల కృష్ణయ్య, వెంకటరెడ్డి, ధరావత్ సైదులు, మొక్క కాశి గౌడ్, బెల్లంకొండ పరశురాములు, ఖాజాబీ, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

**సూర్యపేట ప్రభాతవార్త:** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్.ప్రియాంక, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ.వెంకటరెడ్డితో కలిసి పాల్గొని ప్రజల వద్ద నుండి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఒ కిరణ్‌కుమార్, డిఎఫ్ఒ సతీష్ కుమార్, సిపిఒ వెంకటేశ్వర్లు, డిడబ్ల్యూ జ్యోతి పద్మ, డిఎస్‌సిడిఒ దయానందరాణి, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, డిటిడిఒ శంకర్, డిఈఒ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా సర్వేధికారి నాగేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, ఉపాధి కల్పన అధికారి ఎస్.మాధవరెడ్డి, జిల్లా పశువైద్యాధికారి డి.శ్రీనివాస్, జిల్లా కోశాధికారి రవికుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కెఆర్ఎండిపై చర్చకు బిఆర్ఎస్ నాయకులు సిద్ధమా...

మొదటి పేజీ తరువాయి

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోనిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి సొరంగం మార్గాన్ని కుర్చీ వేసుకొని పనులు పూర్తి చేస్తానని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కనీసం జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పైన రివ్యూ నిర్వహించలేదని నిధులు కేటాయించలేకపోవడం దౌర్భాగ్యం అన్నారు. కెఆర్‌యంబి పై చర్చకు బిఆర్ఎస్ నాయకులు సిద్ధమేనా అసెంబ్లీలో అన్ని చర్చిస్తామని టిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను గతంలోని బిఆర్ఎస్ సర్కాల్ సర్వనాశనం చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జిల్లాకు అన్యాయం చేసింది. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును నిర్వీర్యం చేశారన్న మంత్రి మండిపడ్డారు. దోచుకోవడానికే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. అవసరం లేకున్నా ఉత్తర తెలంగాణ కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టారన్నారని పేర్కొన్నారు. ఒక్క ఎకరానికి కూడా కాళేశ్వరం నీళ్ళు ఇవ్వలేదని, సూర్యాపేటలో మంచినీళ్ళు లేక మూసీ నీళ్ళు తాగుతున్నారన్నారు. రాజకీయాలంటే తెలియని వ్యక్తి జగదీష్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారని ఆయన మండిపడ్డారు. మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఏనాడు



జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై రివ్యూ చేయలేదని మంత్రి కోమటిరెడ్డి ధ్వజమెత్తారు. బాలకృష్ణ అనే ఆర్డీవో క్యాడర్ అధికారి రూ. 1000కోట్లతో దొరికాడని తెలిపారు. మాజీ సిఎస్ సోమేశ్‌కుమార్‌కు 5వేల ఎకరాలు ఉన్నాయని అతడి బండారం త్వరలో బయటకు వస్తుందని అన్నారు. కెసిఆర్ ఇంకా ప్రైవేట్ విమానం లీజ్ క్యాన్సిల్ చేసుకోలేదని.. కుటుంబంతో దుబాయ్‌కు పారిపోవచ్చనే లీజు కొనసాగిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. కీలక శాఖలన్నీ తనవద్ద పెట్టుకొని కెసిఆర్ దోపిడీ చేశారని ధ్వజమెత్తారు.కెసిఆర్ ఫామ్‌హౌజ్‌కు బ్రాంచ్‌కెనాల్ ద్వారా నీరు ఇచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. మాజీ సిఎం కెసిఆర్ ఏపి సిఎం జగన్‌తో కుమ్మక్కు అయ్యారని విమర్శలు గుప్పించారు. కేటాయింపులు లేకుండా జగన్ చెప్పినా వారికి కాంట్రాక్టులు ఇచ్చారు. కెసిఆర్ కుమ్మక్కు అయ్యారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరి స్థానాల్లో డిపాజిట్ కూడా రాదని, మెడిగడ్డం, అన్నారం ప్రాజెక్టులలో జరిగిన అవినీతిలో కేసులు నమోదు అవుతాయని, మాజీ సిఎస్ సోమేష్ కుమార్ చరిత్ర కొన్ని రోజుల్లో బయటకు తీస్తామని ఆయన అన్నారు. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు సమావేశంలో 811 టిఎంసిల కృష్ణా నీటిలో తెలంగాణకు 299 టిఎంసీలు, ఆంధ్రప్రదేశ్ వాటా 512 టిఎంసిలు చొప్పున పంచుకోవాలని 18,19 జూన్ 2015 రోజున జరిగిన సమావేశంలో ఒప్పందంపై సంతకం పెట్టిన విషయం వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు. బిడ్డ కవిత లిక్కర్ కేసులు మాఫీ చేయించుకోవడం కోసం నల్లగొండ మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల ప్రయోజనాలని ఫణంగా పెట్టారని కొడుతుంటే జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పిలిచి హైదరాబాద్ బిర్యానీ పెట్టి పంపించిన దుర్మార్గుడు కెసిఆర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రానికి అప్పగించిందని చెప్పడానికి కెసిఆర్‌కి సిగ్గుండాలని మండిపడ్డరు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనులకు రూ.1500కోట్ల రూపాయలు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ చేయించారు. ఎఎంఆర్ మెయిన్ కెనాల్ పనులు కోసం రూ. 525 కోట్ల ప్రతిపాదనలని ఫైనాన్స్‌కి పంపించా.. ఇతర కాలువల పనుల కోసం వరో రూ.500 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. విలేకర్ల సమావేశంలో డిసిసి అధ్యక్షులు కె.శంకర్ నాయక్, నల్లగొండ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# తోపుచర్ల సమగ్రాభివృద్ధికి కృషి - మంగ యాదగిరి





**మాడ్గులపల్లి ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైననాటి నుంచి పదవికాలం పూర్తి చేసుకున్నంత వరకు ఎంపీ, ఎమ్మెల్యే, జెడ్పిటిసి ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, గ్రామ ప్రజల సహకారంతో తోపుచర్ల గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేసినట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం ఐదేళ్ల పదవికాలం పూర్తి చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమారం వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంగ యాదగిరి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామభివృద్ధికి కేటాయించిన సుమారు రెండు కోట్లకు పైగా నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా తన ఐదేళ్ల కాలంలో గ్రామంలో 117 మంది వివిధ కారణాలతో మృతి చెందడం జరిగిందని, వీరిలో 92 మంది మృతుల కుటుంబాలకు వ్యక్తిగతంగా ప్రతి కుటుంబానికి రూ.5వేలు చొప్పున రూ.4,60,000 ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకోలేని పరిస్థితిలో ఉన్నటువంటి గ్రామంలోని 36 మందికి ఆర్థికంగా చేయూతనందించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసి ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనకు అవకాశం కల్పించి గ్రామభివృద్ధిలో భాగస్వామ్యం పొందిన గ్రామపంచచాయతీ ప్రజలకు, వార్డు సభ్యులకు, కానంరగెస్ పార్టీ పెద్దలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి, ఉపసర్పంచ్ గున్ రెడ్డి మణెమ్మ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు వార్డు సభ్యులు, కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డిలను జెడ్పిటిసి సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గమిని నిరంజన్, నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, సంకలమద్ది మధుసూదన్ రెడ్డి, నన్నెబోయిన సైదులు యాదవ్, రాచూరి యాదగిరి, మంగ జానయ్య, పాంపాటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు రాజ్యాంగ చట్టాలను గౌరవించాలి: చొల్లేటి ప్రభాకర్

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 5:**



ప్రతి పౌరుడు రాజ్యాంగ చట్టాలను గౌరవించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. సోమవారం హాలియా లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసంద ర్భంగా రాజ్యాంగ పరిపాలన – ఓటింగ్ హక్కులు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజ్యాంగం ప్రసాదించిన సామాజిక, అర్థిక, రాజకీయ,న్యాయ హక్కులను పొందాలని అకాంక్షించారు. ప్రతి ఒక్క విద్యార్థి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ యాదయ్య, ప్రొగ్రాం కన్వీనర్ మాధవి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కవియాత్ర కరపత్రం అవిష్కరణ

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 5:**



హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కవియాత్ర కరపత్రాన్ని సోమవారం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అవిష్కరించారు. కార్యక్రమంలో గేయ రచయిత గాయకులు శ్రీకళ రాంమూర్తి, సిరివేరు సాహితీ కళాపీఠం అధ్యక్షులు లింగమూర్తి, రాజనీతి శాస్త్రం అధ్యాపకులు శ్రీరామ్ మోజు, హరికృష్ణ, కామర్స్ లెక్చరర్ అదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంపై అవగాహన


**నూతనకల్,5ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



ఈ నెల 12వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంపై అంగన్వాడీ టీచర్లకు సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ కీసర అశ్రిత రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ ందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ నులి పురుగు నివారణ మాత్రలు అందేలా అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు.మాత్రలను వయసుకు తగ్గట్టుగా ఎంత నమూనాలో ఉపయోగించాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ తారమ్మ, మాణిక్యమ్మ, చిన్ని, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజాప్రతినిధులకు ఘనసన్మానం

**డిండి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



సిపిఐ పార్టీ సర్పంచులకు,వార్డ్ మెంబర్ కు డిండి మండలం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ పార్టీ నల్గొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూనీ బుచ్చిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మహ్మద్ మైనొద్దీన్ తదితర జిల్లా నాయకులు ఈ సన్మానాన్ని చేశారు. సన్మాన గ్రహీతల్లో గోనకోల్ సర్పంచ్ బొల్లె మంజుల శైలేష్, రహమంతపూర్ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, సింగరాజుపల్లి వార్డ్ మెంబర్ ఎలిమినేటి మణెమ్మ హుస్సేన్‌లను పూలమాలతో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కలకొండ కాంతయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గురి నర్సింహ, నూనె వెంకటేశ్వర్లు, ఎనమల్ల నవీన్,వంకేశ్వరం చక్రి,సోమిడి శ్రీను,సురిగి వినయ్,వెంగలయ్య,ప్రవీణ్, లింగమయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర గీత ప్రకటనను పునాలోచన చేయాలి

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 5:**



ఏకపక్షంగా చేసిన రాష్ట్ర గీత ప్రకటనను పునరాలోచన చేసి రాష్ట్ర అవరణకు ముందున్న గీతల ప్రతిపాదికన రాష్ట్ర గీతాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గీత రచయితలలో ఒకరైన కవి, వాగ్గెయకారులు శ్రీకళ రాంమూర్తి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం అనుముల మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర గీతాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా కాకుండా ఏకపక్షంగా ఏర్పాటు చేసినట్లైతే అమరణ నిరాహార దీక్ష చేస్తానని ఇట్టి విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని గత ప్రభుత్వానికి పంపిన అధారాలను చూపుతూ వినతి పత్రం అందజేశారు.

## శాంతిగూడెం మాజీ సర్పంచిని సన్మానించిన ఎమ్మెల్యే

**డిండి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త;** శాంతిగూడెం సర్పంచ్ పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొని సర్పంచి ఇందిరా భాస్కర్ రెడ్డిని సన్మానించారు. ఈసన్మానసభలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వేంకటేశ్వరరావు, ఎంపీటీసీ తూం శేఖర్‌రెడ్డి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, మాజీ సర్పంచులు రాజుకుమార్, ఆంజ నేయులు, గ్రామ నాయ కులు కృష్ణా రెడ్డి, పుల్లారావు, కోలా పిచ్చయ్య,లట్టిపల్లి శేఖం రెడ్డి, అనుబోలు శ్రీనివాస్ రెడ్డి, చిన్నపురెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాలకవర్గానికి ఘనంగా సన్మానం

**దేవరకొండ,5ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

మండలంలోని జటావత్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్ర సుశీల లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ జటావత్ మాత్ర్య, వార్డు సభ్యులు దేవ్య, లక్ష్మణ్,జెత్య, నవనీత, కమ్లి, రోజా, స్వప్నలను సోమవారం గ్రామ పెద్దలు,మాజి ఎంపిటిసి రుక్మి, లక్ష్మిపతి, సూర్యనాయక్, రమేష్,జైపాల్, మంగ్త శ్రీను, చిన్న ,జాగ్య గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకుని గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు వారిని అభినందిసూనత సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధిని ఐకమత్యంతో అభివృద్ధి చేసుకోవాలన్నారు.



## ఎమ్మెల్యే బాలునాయక్‌ను కలిసిన ముదిరాజ్‌సంఘం నాయకులు

**డిండి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



డిండి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దేవరకొండ ఎమ్మెల్యేను ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం డిండిలోని గంగ భవాని దేవాలయం అభివృద్ధి గురించి చర్చించడంతో నిధులు కేటాయిస్తానని ఈసందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు పోలం శ్రీను,మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న,నూకం వెంకటేష్,పోలం లక్ష్మణ్,పోలం శ్రీనువాసులు,నూకం శ్రీను,పోలం సురేష్,కటికర్ల లింగమయ్య, ప్రేమ్‌కుమార్,మల్లేష్ పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో పునః ప్రతిష్ట కార్యక్రమాలు




కోదాడ రూరల్ ప్రభాతవార్త:
ఏడు దశాబ్దాల క్రితం పట్టణంలో నిర్మితమైన శ్రీ కోదండ రామచంద్రు స్వామి ఆలయం కొంత శిథిలావస్థకు చేరుకున్నందున దేవతా విగ్రహాల పునః ప్రతిష్టకై సంకల్పంతో 2019లో శంకుస్థాపన చేసి నిర్మాణము పూర్తికావడంతో మార్చి 20న ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయల ధర్మకర్తలు నాగు బంగి రంగా తెలిపారు. సోమవారం స్థానిక ఎస్ఆర్ కంఫర్ట్‌లో ప్రతిష్టా కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతిష్ట మహోత్సవాల నిర్వాహకులు బ్రహ్మశ్రీ బుర్ర వాసుదేవాచార్యులు కార్యక్రమ వివరాలను తెలిపారు. మార్చి 16 ఉదయం 8:30 గంటలకు బాల ఆలయం నుండి నాగు బండి రామ్మూర్తి గారి నగర్‌లో గల యాగశాల వరకు శోభాయాత్ర, సాయంత్రం నాలుగు గంటల నుండి పూజా కార్యక్రమాలు, మార్చి 17 ఉదయం 8:30 నిమిషలకు జలబిందెల గ్రామోత్సవము జలాధివాసుము, సాయంత్రం 6 గంటలకు పూజా కార్యక్రమాలు, మార్చి 18 ఉదయం 9 గంటలకు దేవతామూర్తుల ఊరేగింపు, సాయంత్రం 6 గంటలకు పూజా కార్యక్రమాలు, మార్చి 19 ఉదయం 6 గంటలకు ప్రభాత బలిప్రధానం, మార్చి 20 ఉదయం 10:02 గంటలకు ప్రతిష్ట కార్యక్రమం, భూరి అన్నసంతర్పణ, సాయంత్రం 6:30 గంటలకు శాంతి



కళ్యాణ మహోత్సవం జరుగునని తెలిపారు. కావున భక్తులందరూ పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట మహోత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు గరిడేపల్లి లక్ష్మణరావు, పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, ఇరుకుల్ల చెన్నకేశవరావు, వెంపటి మధుసూదన్, కొత్తూరు శ్రీనివాసరావు, చల్లా నరసింహారావు, దేవరశెట్టి బ్రహ్మంలు పాల్గొన్నారు.

## ఓటు హక్కుకు ధరఖాస్తు చేసుకోండి

మునగాల, ప్రభాతవార్త:
వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ నియోజక వర్గం ఎన్నికల్లో అర్హులైన వారు గ్రాడ్యుయేట్ ఓట్ నమోదు చేసు కోవాల్సిందిగా తహసిల్దార్ ఆంజనేయులు కోరారు. ఇంతకుముందు నమోదు చేసుకున్న వారు కూడా మరల పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుం దని, నమోదు అర్హత మీరు 01.11.2020 కంటే ముందుగా పట్ట భద్రులై ఉండాలని, ఫారం 18 దరఖాస్తులో ఓటరు యొక్క వివరాలు(ఈపిక్ నెం.) ఆధార్ కార్డు, వివరాలు, డిగ్రీ లేక డిప్లమా సర్టిఫికేట్, మొబైల్ నెంబరు, ఈమెయిల్ ఐడి, ఒక పాస్ ఫోటో జతపరుస్తూ అట్టి దరఖాస్తును తహసిల్దార్ కార్యాలయంలో అప్పగించాల్సిందిగా కోరారు. లేదా ఆన్‌లైన్ నందు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని, చివరి తేదీ ఈనెల 6 కావున అందరూ సద్వినియోగం చేసుకోగరని సూచించారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం

నడిగూడెం,ప్రభాతవార్త,ఫిబ్రవరి 05:



సాగర్ ఎడమ కాలువ కింద లక్షలాది ఎకరాలకు నీరు విడుదల చేయించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డిల ఫ్లెక్సీలకు సోమవారం కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. కొత్తగూడెం మేజర్ కాలువకు నీరు విడుదల చేయించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. వరిపైర్లు ఎండిపోతున్న నేపథ్యంలో నీరు విడుదల చేయడంతో రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. వందలాది ఎకరాలు నీటి సౌకర్యం లేక ఎండిపోయే ప్రమాదం నెలకొనడంతో పైర్లను కాపాడేందుకు మంత్రి ఉత్తమ్ నీరు విడుదల చేయించడం పట్ల హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రత్నవరం గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమగాని రవిగౌడ్, ఉపసర్పంచ్ ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి ఉమారఘువీర్, మాజీ సర్పంచ్ పసుపులేటి వినయ్‌వర్ధన్, నాయకులు సీతమ్మ, భూపాల్‌రెడ్డి, ఉపేందర్, రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సయ్య, గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

మునగాల, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరుగు గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. బంద్‌కు సంబంధించిన కొక్కిరేణి గ్రామంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు, మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, రైతు సంఘం కార్యదర్శి రావులపెంట వెంకన్న, మండల కమిటీ సభ్యుడు రేఖ లింగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, ఇంటూరి హుస్సేన్, హమాలీ మేస్త్రీలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీరు నిల్వతో ఇక్కట్లు ..!

-మురుగునీరు నిల్వ ఉన్న దృశ్యం
నడిగూడెం,ప్రభాతవార్త,ఫిబ్రవరి 05:



మండల కేంద్రమైన నడిగూడెం రామాలయానికి వెళ్ళే వీధిలో మురుగు కాల్వలో నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తుంది. దీంతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. అధికారులకు విన్నవించినప్పటికి మురుగునీరు తొల గించే విషయంలో చర్యలు తీసుకోకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని ప్రజలు అంటున్నారు. మురుగు నీరు ఒకే చోట నిల్వ ఉండడంతో దోమలు, వ్యాధి చెందుతున్నాయి. రోజురోజుకు దోమల బెడద తీవ్రమవ్వడంతో జ్వరాల పడాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. ప్రధాన రహదారిపై ఉన్న కాల్వలో నీరు నిల్వ ఉండడం ఇబ్బంది మారిందిగా మారింది. ప్రత్యేక అధికారి చొరవ తీసుకుని మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నడిగూడెం, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెంలో సోమవారం రజకసంఘం ఆధ్వర్యంలో 2024వ సంవత్సరం క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర నాయకులు కొరట్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రజకుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు ప్రసాద్, రంగయ్య, లింగయ్య, నాగేశ్వరరావు, వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో స్టడీ చైర్‌ల ఏర్పాటు

అనంతగిరి ప్రభాతవార్త :



దాతలు కల్పించిన సదుపాయాలను పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలని గోండ్రియాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లడ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం అనంతగిరి మండలం గోండ్రియాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సుమారు రూ.30 వేల విలువ గల స్టడీ చైర్స్ అందజేసి మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల్లో చదువుకోడానికి స్టడీ చైర్స్ ఎంతో సౌకర్యంగా ఉంటాయన్నారు. దాతలైన బట్ట మాధవరావు, బండ్ల కరుణాకర్, పుసులూరి సావిత్రమ్మ, హెచ్ఎం తల్లాడ శ్రీనివాసరావులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగజ్యోతి, అశోక్ రెడ్డి, ఉపేందర్, బాలాజీ, లక్ష్మీనరసయ్య, విజయ్, జానకి రాములు, వెంకటరత్నం, రంగారావు, మెటికల నాగేశ్వరరావు, రజని తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

చిట్యాల, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:
ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సరస్వతి జూనియర్ కళాశాలలో రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కరపత్రాలు విడుదల చేశారు. డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో విద్యార్థులపై జరిగే దాడులను అరికట్టేందుకు అన్ని రంగాలలో విద్యార్థులు మహిళలు ఎంతో కష్టపడుతున్న మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీజ, సౌమ్య, ఫాతిమా, శ్రీవల్లి, స్వాతి, శివాని, రాధిక, తదితరులు ఉన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

చిట్యాల, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:
మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో జరుగుతున్న డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సోమవారం పరిశీలించారు. డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని, పనులలో నాణ్యత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పిటిసి చేపూరి యాదయ్య, జిట్ట చంద్రకాంత్, రెముడాల మధు, బొబ్బలి రామ్‌రెడ్డి, దేశపాక రాజేష్, ముప్పా ముత్తిరెడ్డి, పోలక యేసు, చొల్లేటి శ్రీకాంత్, గంటా శ్రీనివాస్‌రెడ్డి, చిరబోయిన సత్తయ్య, ఈసం రాజు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు శారీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయి : మక్బుల్ అహ్మద్



ఫ్రెండ్స్ క్రికెట్ సభ్యులు ముని రవి ప్రసాద్, రహీం, తాజుద్దీన్, శ్రీనివాస్, లింగయ్య గౌడ్, జానీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:*
క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయని జిల్లా క్రీడల అధికారి మక్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. ఫ్రీడమ్ ఫ్రెండ్స్ క్రికెట్ ఆధ్వర్యంలో పుల్లెంల శ్రీనివాస్‌గౌడ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఆయన పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 20 నుండి ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్ ముగిసిందన్నారు. ఉమ్మడి జిల్లా నుండి 40 జట్లు ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్నట్లు వివరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ మొదటి బహుమతి ఆర్‌సిసి టీంకు ఫ్రీడం ఫ్రెండ్స్ క్రికెట్ సభ్యుల సహకారంతో రూ. 50వేల నగదు బహుమతి అందజేశారు. రెండవ బహుమతి ఫ్రీడమ్ జట్టుకు నల్లగొండ ఇంచార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ సహకారంతో రూ.30వేల నగదు బహుమతి అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సీరిస్‌గా ఉదయ్‌కి రూ. 5,550 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రీడమ్




## చిన్నారిని ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*కేతేపల్లి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ మనుమరాలి మొదటి జన్మదిన వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని చిన్నారికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌గా బుర్రి శ్రీనివాస్‌రెడ్డి నియామకం

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:*
నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌గా 32వ వారనఉడ కౌన్సిలర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి నియామకయ్యారు. అర్‌అండ్‌బి, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో సోమవారం నల్లగొండ మున్సిపాలిటీలో నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. సమావేశానికి హాజరైన మెజార్టీతో కౌన్సిలర్లు బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. గత నెల 8న బిఆర్‌ఎస్ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిపై అవిశ్వాసం నెగ్గడంతో చైర్మన్ పీఠాన్ని బిఆర్‌ఎస్ కోల్పోయిన విషయం విధితమే. సోమవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో బుర్రిశ్రీనివాస్ రెడ్డిని చైర్మన్‌గా ఎన్నుకోగ మంత్ర కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ హరిచందన దాసరి సమక్షంలో ఇంచార్జి మున్సిపల్



కమీషనర్ ఆర్డీవో రవి, బుర్రిశ్రీనివాస్ రెడ్డికి నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా బుర్రి శ్రీనివాస్‌రెడ్డి నుండి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ హరి చందన దాసరి, ఇతర అధికారులు, కౌన్సిలర్లు పూలమాలలు శాలువాలతో సత్కరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన దైద రవీందర్

**కేతేపల్లి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం తుంగతుర్తి



గ్రామానికి నిరుపేద కుటుంబానికి చెందిన గూడపూరి ప్రశాంత్ (28 సంవత్సరాలు) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మృతదేహానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించి, రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వీరితోపాటు కేతేపల్లి సింగిల్ విండో చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, కేతేపల్లి ఎంపిపి పెరమళ్ళ శేఖర్, సింగిల్ విండో డైరక్టర్ గార్లపాటి సుధీర్‌రెడ్డి, ప్రసాద్, తుంగతుర్తి గ్రామశాఖ అధ్యక్షులు వెంకన్న, సైదులు, విద్యాసాగర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మినార్ నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ. 50వేలు విరాళం



*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 05,ప్రభాతవార్త:*
చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని ఈద్గా మినార్ మరియు ప్రహరీ గోడ నిర్మాణ పనులకు రూ. 15లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆగ్రామ సరయే మీర్ అలంగిరి మస్జిద్ కమిటి ఆద్వర్యంలో ముస్లింలు సోమవారం నల్లగొండకు వెళ్తున్న రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మార్గమధ్యలో టోల్‌ప్లాజా వద్ద మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన మంత్ర ఈద్గా మినార్ నిర్మాణ పనులను తనవంతుగా రూ. 50వేలు నగదు విరాళాన్ని మస్జిద్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్‌కు అందజేశారు. గతంలో ఈద్గా మినార్ నిర్మాణానికి మంత్రి ఒక లక్ష రూపాయలు విరాళాన్ని అందజేసిన విషయం తెలిసిందే ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి కూడా నిధులను మంజూరు చేయిస్తానన్నారు. అనంతరం మస్జీద్ కమిటి తరపున మంత్రికి పూలమాల వేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నిధులు మంజూరుకు సహకరించిన పిఏసిఎస్ డైరక్టర్ దోర్నాల రామచంద్రం, ఎంపిటిసి సభ్యురాలు దుబ్బ పద్మకుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్‌లను శాలువాలు కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎండి జబ్బార్, షేక్ ఫక్కీర్, గాలిబ్, ఖాన్, ఎండి సాజిద్, ఎండి అమేర్ తదితరులు పాల్గొన్నారు

## గర్ల్స్ కన్వెన్షన్‌ను విజయవంతం చేయాలి

*దేవరకొండ,5ఫిబ్రవరి,ప్రభాతవార్త:*




ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈ నెల 10,11 తేదీలలో నల్లగొండలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌కు బాలికలందరూ తరలిరావాలని ఎన్‌ఎస్‌ఎఫ్ఐ కమిటి సభ్యురాలు నేనావత్ ఉమా పిలుపునిచ్చారు. సోమవారం పట్టణం ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కమిటి కమిటి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌కు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినిలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అడ్డుకోవాలని, అందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చట్టాలు చేయాలని కోరారు.డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్‌లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కన్వెన్షన్‌కు జాతీయ , రాష్ట్ర నాయకులు మహిళా మేధావులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కన్వెన్షన్‌లో దేశవ్యాప్తంగాఉన్న విద్యాలయాలలోని విద్యార్థుల సమస్యలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సరస్వతి అనిత,అఖిల, దివ్య , మంజుల,సుప్రియ, శ్రావణి, అనూష, నందిని, హసీనా, శారద, సానియా, అనూష, నిర్మల ,రాజేశ్వరి, నికిత, ప్రవళిక, అశ్విని,తదిరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం అధ్యక్షులుకు ఘనంగా సన్మానం

*ఆలేరు ప్రభాతవార్త:*
ఆలేరు నగర పురపాలక సంఘం 9వ వార్డుకు చెందిన టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలంకు, కోశాధికారి కొన్నె మల్లేష్‌కు ఇటీవల ఆలేరు నూతన కురుమ సంఘం అధ్యక్షులుగా గెలుపొందడంతో ఆలేరు కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ ఆధ్వరనంయలో ఘనంగా సత్కరించారు. తన నివాసంలో యాదగిరిగుట్ట మండల కేంద్రం బాబుపేట గ్రామానికి చెందిన యాదగిరిగుట్ట కురుమ సంఘం మండల అధ్యక్షులు కౌడె మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలేటి అనిల్, జెట్టా సిద్ధులు, మన్నే సంతోష్, వెంకటేష్, బహదూర్ పేట మాజీ కురుమ సంఘం అధ్యక్షులు కుళ్ళ సిద్ధులు, పిక్క శ్రీనివాస్, నర్సింహులు, బండ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



## సాగర్‌లో అక్రమ కట్టడాలు కూల్చివేత

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:*
నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలలో కొందరు అక్రమార్కులు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ రెవిన్యూ, పోలీస్ జిల్లా టాస్క్‌ఫోర్స్, ఫైర్ అధికారులు ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలను సోమవారం కూల్చి వేశారు. హిల్‌కాలనీ విజయ విహార్ వెనుక సుమారు 20 అక్రమ పునాదులను నిర్మాణాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భం గా నందికొండ మున్సిపల్ ఇంచార్జి కమీషనర్ వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ మున్సిపల్ 2019 యాక్ట్ ప్రకారం నందికొండ పురపాలక సంఘం పరిధిలో అక్రమ కట్టడాలు కూల్చివేయడం జరిగింద న్నారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించిన విక్రయించిన



చట్టపరంగా తగు చర్యలు చేపడతామని తెలిపారు. మొదటి విడతగా సుమారు 20 అక్రమ కట్టడాలను గుర్తించా మన్నారు. త్వరలోనే నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అక్రమ కట్ట డాలపై చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. బీసన్న, విజయపురిటౌన్ ఎస్ఐ సంపత్‌గౌడ్, తిరుమలగిరి సాగర్ ఎస్ఐ సురేష్, హాలియా ఎస్సై శోభన్, రెవిన్యూ అధికారులు ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది మరియు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనపై క్యాబినేట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**...సిఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర క్యాబినేట్‌కు ధన్యవాదాలు**

**....బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్**

*మర్రిగూడ,5ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సమగ్ర కుల గణన చేపట్టాలని ఆదివారం జరిగిన రాష్ట్ర క్యాబినేట్ విధానపరమైన నిర్ణయాన్ని ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని, ఇది తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చరిత్ర అవుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టాలని ఇటీవల సచివాలయంలో జరిగిన బిసి సంక్షేమ సమీక్ష సమావేశంలో నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం వెంటనే క్యాబినెట్‌లో ఆమోదించడంతో బిసి సమాజం తరుపున సిఎం రేవంత్‌రెడ్డికి ,మంత్రి పొన్నం ప్రభాకర్,ఇతర క్యాబినెట్ మంత్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుల గణన లేకపోవడంతో స్వాతంత్ర్యం వచ్చిచ 76 సంవత్సరాలు గడుచినా బిసిలకు న్యాబద్ధంగా రావలసిన నిధులు,నియామకాలు కోల్పోయామని, 60శాతం ఉన్న బిసిలు అభివృద్ధికి



నోచుకోలేదని ఆవేధన వ్యక్తం చేశారు.కులాల లెక్కింపుతో బిసిలకు భవిష్యత్తులో న్యాయం దక్కుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దీనిపై విధివదానాలు రూపొందించి ,వెంటనే బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని ఆయన కోరారు. కుల గణన డిమాండ్ వెనుక విదేశీ హస్తముందనే కొత్త కోణాన్ని తీసుకొచ్చి సమాజాన్ని తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ,ఇక కుల గణన వ్యతిరేకుల ఆటలు ఇక ఎన్నోరోజులు సాగవని జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు.

# గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం విజయవంతం చేయండి

**- పిట్టల శ్రీనివాస్**

*మునుగోడు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గావ్ ఛలో బస్తీ ఛలో కార్య క్రమంలో భాగంగా సోమవారం మండల కోఆర్డినేటర్ శంభుగౌడ్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఓబిసి మోర్చా స్టేట్ మీడియా సెల్ కమిటి కన్వీనర్ పిట్టల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని గావ్ ఛలో బస్తీ ఛలో కార్య క్రమాల పూర్తి వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండల, జిల్లా, రాష్ట్ర పదాధికారులు ప్రతి ఒక 2రు గ్రామాలవారీగా సమయం కేటాయించి బూత్‌స్థాయినుండి బూత్ కమిటి ప్రక్షాళన, పన్నా ప్రముఖ్‌ల నియామకం, బూత్ సోషల్ మీడియా కన్వీనర్ నియామకం, నమో యాప్‌ల ప్రచారంతో కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాల గురించి పూర్తి వివరణ, లబ్దిదారుల ఎంపిక, ఓటర్స్, యువజన నాయకులతో సమావేశాలు నిర్వహించి మరోసారి మోదీ ప్రభుత్వ ఏర్పాటుదిశగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త పని చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దర్శనం వేణుకుమార్, బొడిగె అశోక్‌గౌడ్,(మండల కోఆర్డినేటర్), మంగి దయాంజనేయులు (ఓబిసి మొర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు), కర్నాటి లింగయ్య, పెంబల్ల జానయ్య, కంభంపాటి నరసింహ, మాదగోని నరేందర్‌గౌడ్, చొల్లేటి బ్రహ్మాచారి, దుబ్బ జల్లయ్య, ఏర్పుల క్రాంతి, జీడిమడ్ల జానీ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మె విజయవంతం చేయాలి



*మర్రిగూడ,5ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా సోమవారం మర్రిగూడ పిహెచ్‌సిలో ఆశా వర్కర్లు డాక్టర్ దీపక్‌కు సమ్మె నోటీసు అందజేశారు.కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రామీణ కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని ఆశవర్కర్లకు పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి కార్మిక,మతతత్వ విధానాలను దిక్కరిస్తూ ప్రతి ఘటనకు పూనుకోవాలని అన్నారు. ఈ నెల 16న జరిగే సమ్మెలో వివిద కార్మిక సంఘాలు,కార్మికులు పాల్గొని న్యాయ పోరాటానికి,హక్కుల సాధనకై ఉధ్యమించాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్, తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉపాధిహామిని విస్తరింప జేయాలని, రోజుకు 600 కూలీ ఇవ్వాలని,డీజిల్ ,పెట్రోల్ ధరలు దగ్గించాలని,తదితర డిమాండ్‌లు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు జంపాల వసంత, ఏర్పుల పద్మ, కాలం సుజాత, ఎస్‌కె సైదాబి, భీమనపల్లి అరుణ, పందుల పద్మ, అందకుల యాదమ్మ, పల్లె కౌసల్య, మేరి,దుర్గమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

## బ్రహ్మోత్సవాల నిర్వహణపై అధికారులతో సమీక్షా సమావేశం

**ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా - ఎమ్మెల్యే**

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు జరుపనున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించాలని, బ్రహ్మోత్సవాలకు విచ్చేసే అశేష భక్త జనానికి ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.సోమవారం గట్టుపై ఆలయ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అంతకుముందు ఆలయ అధికరాఉలు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి గర్భాలయంలో విశేష పూజార్చనలు నిర్వహించి వేదాశీర్వచనాలను అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంలో పని చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం



చేయాలని సూచించారు.ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చూడాలని అన్నారు.కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్ నవీన్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*చండూరు,5ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



పిఆర్‌టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం చండూరు మండల నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం, పిఆర్‌టియు తెలంగాణ చండూరు మండల అధ్యక్షులు గురజాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి ఇమామ్‌లు సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని కోరారు.మండల అధ్యక్షుడు ధనయ్య మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల ఉపాధ్యాయులు డిఎ, పిఆర్‌సి బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని,అదేవిదంగా పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో మండల బాధ్యులు కర్నాటి రమేష్, రామగిరి శ్రీనివాసాచారి, వనం భిక్షపతి, ఉపాధ్యాయులు కిషన్ ప్రసాద్,రాంబాబు, నాగరాజు, యాదగిరి, కౌసల్య,సరిత, తదితరులు పాల్గొన్నారు.

# యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బజరంగ్ ప్రసాద్ నియామకం

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:*



తెలంగాణ బిసి సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలంబట్ల బజరంగ్ ప్రసాద్‌ను నియమిస్తూ సోమవారం బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రహరి రామరాజు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బజరంగ ప్రసాద్ మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలను రిజర్వేషన్ల ప్రకారంగా అభివృద్ధి చేయాలని కోరారు. కులగనలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చక్రహరి రామరాజు, గౌరవాధ్యక్షులు కందుకూరి సూర్యానారాయణ, ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కార్యనిర్వహక అధ్యక్షులు కాసోజు విశ్వనాథం ఉన్నారు.

# గృహజ్యోతి ఫధకం కోసం వివరాల సేకరణ

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రేశపెట్టనున్న గృహజ్యోతి పథకానికి గాను విద్యుత్ వినియోగదారులు తమ యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఫోన్ నెంబర్లను తమ ఇంటివద్దకు వచ్చే విద్యుత్ శాఖ సిబ్బందికి అందించి సహకరించాలని మండల విద్యుత్ శాఖ ఒక ప్రకటనలో కోరింది.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తాం

–నియోజకవర్గ అభివృద్ధికి నిరంతం కృషి చేస్తా

–తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

**తుంగతుర్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**

పేద ప్రజలకు మెరుగైన వైద్య అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో రూ.44కోట్ల వ్యయంతో భవన నిర్మాణానికి భూమి పూజ కార్య క్రమం నిర్వహించారు. అనంతరం ప్రజల సమస్యలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అభివృద్ధి అవుతాయన్నారు. ప్రభుత్వం ఒక నెల సమయంలోను తుంగతుర్తి ఆసుపత్రి నిరా ్మణానికి సంబం ధించిన శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహాతో మాట్లాడి కావాల్సిన నిధులు మంజూరు చేయాలని కోరడంతో ఆసుపత్రి నిర్మాణ పనులు నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా నిర్మాణం 18నెలలో పూర్తి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, డీఎంహెచ్ఓ కోటాచలం, వైద్యాధికారులు వెంకటేశ్వర్లు, నిర్మల్‌కుమార్, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో



బీంసింగ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్‌రావు, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, సుధాకర్‌రెడ్డి, అవిలమల్లు, మడ్డి కృష్ణమూర్తి, అజయ్, రాంబాబు, కొండ రాజు, ఒరుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

–మాజీ ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

–బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు బీమా చెక్కులు అందజేత

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం నమిలె, గుండాల మండలం బండకొత్తపల్లి, వెల్మజాల గ్రామాలకు చెందిన ముగ్గురు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా ఒకొక్కరికి రూ.2లక్షల చొప్పున ముగ్గురుకి రూ.6లక్షల చెక్కులను సోమవారం యాదగిరిగుట్టలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్



రెడ్డి, జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి అందజేశారు.

## పాదం గుడి అభివృద్ధికి రెండు లక్షలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఉన్న పాదం గుడి శివాలయం అభివృద్ధికి గ్రామానికి చెందిన సూర రాములు దంపతులు మరియు ఆయన కుమారుడు సూర ఆంజనేయులు భారీ మొత్తంలో విరాళం అందజేశారు. చెర్వు గట్టు శ్రీ జడల రామ లింగేశ్వర స్వామి పాదాలు పెట్టిన ఆలయంలో భావించే పాదం గుడిలో నెలవై ఉన్న పరమేశ్వరుడు అందరికీ ఆపద్భాం ధవుడు ఆయన ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని రాములు అన్నారు.సోమవారం ఆలయానికి సంబంధించిన రాతి ద్వారాలు, గరుడ స్థంభము, పాలకమండరీలు, ఆలయంలో నెలకొల్పబోతున్న రెండు విగ్రహాలకు సంబంధించి ఆర్డర్‌ను వరంగల్‌లో ఇచ్చారు.ఇందుకు కావలసిన రూ.216000/-లను ఆయన మొత్తంగా అందజేశారు.కార్యక్రమంలో దాతలకుటుంబ సభ్యులు, సాగర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా బుర్రి శ్రీనివాస్ రెడ్డిని నార్కట్‌పల్లి మండల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## మండల అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



స్వల్ప అనారోగ్యానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యను నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సోమవారం ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, వడ్డె భూపాల్ రెడ్డి, జెరిపోతుల భరత్, చిక్కుళ్ళ శివ, ప్రజ్ఞాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిట్యాల, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** స్థానిక రవి జూనియర్ కళాశాలలో 2004 06 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు తాము చదివిన రవి జూనియర్ కళాశాలలో కలిసి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్దులు నేర్పించిన గోవర్థన్, నారాయణరెడ్డి, బాల్‌రెడ్డి, లింగయ్య, రాజేష్‌రెడ్డి, లక్ష్మినారాయణ, యాదగిరి గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంగాపురం రాము, రాచమల్ల శ్రీనివాస, ఎడ్ల శ్రీశైలం, ఏళ్ళ దేశ్‌కుమార్, మేడి భూపాల్ నాగులవంచ ప్రవీణ్, స్వాతి, మౌనిక, చైతన్య, జ్యోతి, కవిత, స్వప్న, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ నార్కట్‌పల్లి జడ్‌పిటిసి బండ నరేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు నాయకులు ఆయనను స్వయంగా కలుసుకుని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట స్థానిక నాయకులు పుల్లెంల ముత్తయ్య, ప్రజ్ఞాపుర ం రామకృష్ణ, ఉపేందర్, భాషపాక రవి, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై ఆయనకు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన భకులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో కొండపై కొలువుదరి భక్తుల కోరికలు తీరుస్తున్న అతి పూరాతనమైన ఆలయం ముద్ద శంభులింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కొరకు తమ వంతు సహకారంగా కొండపాకగూడెం గ్రామానికి చెందిన భక్తులు వల్కి శంకరయ్య అలివేలు దంపతులు రూ.10,116/- విరాళం అందించడంతో పాటు ఆలయ ప్రాంగణంలో పరిసరాలు సరి చేయడానికి తన జెసిబి ఒక్కరోజు కోసం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు తెలిపారు.ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ దాతలు ఉదార హృదయంతో ఆలయ అభివృద్ధికి ఆర్థిక హార్దిక సహాయ సహకారాలను అందించాలని కమిటి సభ్యులు కోరారు.

## ఆర్యక్షత్రియ యువ సంఘం కార్యవర్గం ఎన్నిక

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ ఆర్య క్షత్రియ యువజన సంఘ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. యువజన సంఘం అధ్యక్షులుగా పకిడే మల్లేశం, ఉపాధ్యక్షులుగా కుసుంబ లింబాద్రి, కోశాధికారిగా లింగంపల్లి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కుసుంబ కిషన్, సలహాదారుడుగా లకోట స్వదేశ్‌లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని బిజెపి సీనియర్ నాయకులు మోకిలే విజయేందర్ అభినందించారు.

## ప్రత్యేక అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

**-అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక**

సూర్యపేట ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా జిపిలలో నియమించిన ప్రత్యేక అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని జిపిలలో నియమించిన ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ సభల తీర్మానం ద్వారా పనులు చేపట్టాలని, ప్రాధాన్యత క్రమంలో అత్యవసర పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో డిపిఓ యాదయ్య, పిడి కిరణ్‌కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారులు సాంబి రెడ్డి, శ్రీరాములు, తహసిల్దార్‌లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటిషియన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రియాంక చక్కా

సూర్యపేట ప్రభాతవార్త:



స్థానిక సూర్యాపేట పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం వారు ఏర్పాటు చేసిన బ్యూటిషియన్ శిక్షణ శిబిరన్ని అడిషనల్ కలెక్టర్ లోకల్‌బాడీ ప్రియాంక చక్కా ఐఏఎస్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రానించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క మహిళా సాధికారత సాధించే దిశగా ముందుకు వెళ్లాలని, ఇక్కడ ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య, బ్యూటిషియన్ శిక్షకురాలు కవిత, జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, ఫైనాన్సియల్ లీటరసీ తేజస్విని, ఎంటీఎస్ భవ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్‌సిని పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు**



**సూర్యపేట ప్రభాతవార్త:** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ యంత్రాల ఎఫ్.ఎల్‌సిని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్‌రావ్ సంబంధిత అధి కారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో ఈవీఎం గోడౌన్‌లో నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్‌సిని అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక, ఏ.వెంకట్‌రెడ్డితో కలిసి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు సూర్యాపేట కృష్ణయ్య, కోదాడ సూర్యనారాయణ, హుజుర్‌నగర్ జగదీశ్వర్ రెడ్డి, ఆయా నియోజకవర్గాల తహసిల్దార్‌లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు బీజేపీ పార్టీ నుండి అబిద్, బిఆర్ఎస్ నుండి సత్యనారాయణ, సిపిఎం నుండి కోటా గోపి, వైఎస్ఆర్‌సిపి నుండి డి.రమేష్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత రెడ్డితో చర్చించి అన్ని విధాలుగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మేకల అభినవ స్టేడియంలో నిర్వహించిన దివ్యాంగుల జిల్లా స్థాయిక్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాటా ్లడారు. సకలాంగులతో సమానంగా దివ్యాంగులకు కూడా నల్గొండలో ప్రారంభించనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో అవసరమైన వృత్తులలో శిక్షణ ఇస్తామన్నారు. రానున్న రోజుల్లో దివ్యాంగులకు మెడికల్ కళాశాల, మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని దివ్యాంగులు ఆధైర్య పడకుండా ముందుకు సాగాలని సూచించారు. కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆ దిశగా దివ్యాంగులు ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఫలాలు అందించే విధంగా రుణ సదుపాయాలను కల్పిస్తామన్నారు. దివ్యాంగులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఎప్పుడైనా సెక్రటేరియట్‌కు వచ్చి తనను కలవవచ్చన్నారు. గతంలో ఆ నాలుగు కుటుంబాలే బాగుపడ్డాయని, ప్రస్తుతం తెలంగాణలో ప్రజా ప్రభుత్వం వచ్చిందని అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ హరిచందన దాసరి, అడిషనల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి, డిఎస్ వైఓ మక్బూల్ అహ్మద్, ఆర్డీవో రవి, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

### విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సందర్శించిన మంత్రి

ప్రభుత్వ కళాశాలలో విద్యను బెదిరిస్తున్న విద్యార్థులు అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలని రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ కళాశాల కోమటిరెడ్డి ప్రతి కళాశాల లో ఆయన పర్యటించి విద్యార్థులకు డ్యూయల్ డేస్క్ బెంచీలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే చర్చించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా విద్యను భరించాలని ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

# ప్రత్యేకాధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### రాష్ట్ర రహదారులు,భవనాలు సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు బాధ్యతతో తమ విధులు నిర్వహించాలని రాష్ట్ర రహదారులు, భవనాలు సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా అధికారులు ఎన్నికలు నిర్వహించే వరకుఅదనపు బాధ్యతలు నిర్వహించవలసి ఉన్నందున గ్రామపంచాయతీలో ముఖ్యంగా తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. రాబోయే ఫిబ్రవరి,మార్చి నెలలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున, తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని ట్యాంకులు,పైప్ లైన్ లీకేజీలు రిపేర్ చేయాలన్నారు.ఎమ్మెల్యేలకు కేటాయించిన నిధులనుంచి తాగునీటి సమస్యకు పరిష్కారానికి నిధులు కేటాయించడం జరుగుతుందని, ఇంకా ఏమైనా సమస్య ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ఫిబ్రవరి 7 నుంచి 14 వరకు గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తమ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండి గ్రామపంచాయతీలో ఎటు వంటి నిధులుఉన్నాయి,నిధులలభ్యత,ఎంత ఖర్చు పెట్టారని పరిశీ లించాలన్నారు. గ్రామ పంచాయతీలో ముఖ్యంగా తాగు నీటి సమస్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామపంచాయతీ ఇంటి పన్ను, లేఅవుట్ అనుమతులు,నాలా టాక్స్ సక్రమంగా వసూలు చేయాలని తెలిపారు గ్రామ పంచాయతీ కి వచ్చే ఆదాయంతో గ్రామ పంచాయతీ నిర్వహణ చేయాలన్నారు. ఈసమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ పథకం గురించి వివరించారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా 18 రకాలచేతి వృత్తులకు ఒక లక్ష రుణం 5శాతం వడ్డీతో అందజేయడం జరుగుతుందని, 18 నెల్లో తిరిగి చెల్లించేవలసి ఉంటుందన్నారు. ఈసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్‌పాటిల్,జడ్‌పి సిఈఓ.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కోమటిరెడ్డికి ఘన స్వాగతం పలికిన నాయకులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

పలు అభివృద్ధికి కార్యక్రమాలలో పాల్గొనడానికి నల్లగొండ వెళుతున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ని నార్కట్‌పల్లి బైపాస్‌వద్ద స్థానిక నాయకులు కలుసుకుని ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తమ కూతురు వివాహానికి విచ్చేసి ఆశీర్వదించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెగోని నర్సింహ్మ ఆయనకు వివాహ ఆహ్వాన పత్రికను అందించగా తప్పకుండా హాజర వుతానని నవ్వుతూ అందరినీ పలకరించి మాట్లాడారు.



# ప్రజలలో భద్రతభావం పెంపొందించడానికి కార్డన్ సెర్చ్

## - సిఐ రామలింగారెడ్డి



నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ప్రజలలో భద్రతభావం పెంపొందించడానికి కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి అన్నారు. సోమవారం తెల్లవారుజామున నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ ప్రజల్లో భద్రత కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘ విద్రోహక శక్తులు అసాంఘిక కార్య క్రమాలకు పాల్పడుతూ ప్రజా జీవనాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించి ప్రజలకు రక్షణ కల్పించడమే కార్డన్ అండ్ సెర్చ్ లక్ష్యమన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఊళ్లోకి వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. కార్డన్ సెర్చ్‌ద్వారా ప్రజల్లో భద్రతా భావం పెరుగుతుందన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు పోలీస్‌శాఖ పూర్తి అప్రమత్తతో ఉంటూ నిరంతర నిఘా, పెట్రోలింగ్ వాహనాలతో పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొన్నారు. కార్డన్ సెర్చ్‌లో సరైన పత్రాలులేని 73 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, ఒక టాటా ఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని సరైన పత్రాలు వాహన యజమాని ఇచ్చి తర్వాత విచారణచేసి ఎండింగ్ చలానా కట్టించి వాహనాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్డన్ సెర్చ్‌లో మేడ్చల్ ఎస్ఐ ఈ.పరమేష్‌తోపాటు మరో 4 గురు ఎస్‌ఐలు, ఇద్దరు ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుల్ 20మంది, కానిస్టేబుల్స్,హోంగార్డ్స్ ఉన్నారు.




## డ్రైవర్ శేఖర్ కుటుంబానికి రూ.75 వేలు సహాయం అందించిన స్నేహితులు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు అకాల మరణం చెందటంతో 1995- 2000 బ్యాచ్ స్నేహితులందరు కలిసి రూ.75 వేలు ప్రోగుచేసి అకాల మరణం చెందిన స్నేహితుడు పాలపాటి శేఖర్ కుటుంబానికి సోమవారం ఆర్థిక సహాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ పేదరికంలో ఉన్న శేఖర్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి శేఖర్ పేదకుటుంబాన్ని ఆదుకోవాలనితెలిపారు. ఈ కార్య క్రమంలో కిష్టపాటి సైదిరెడ్డి, గంజి వెంకీ, సందీప్, సైదులు, సత్యనారాయణ, అల్లావుద్దీన్, నరసింహ, వెంకన్న, పాపారావు, శివ, కిశోర్, వినాయకరావు, రాము, కుమార్‌లు పాల్గొన్నారు.


## మేళ్లచెరువు జాతరలో కొబ్బరికాయలు, ప్రసాదం అమ్ముకునేందుకు 7వ తేదీ బహిరంగ వేలం

మేళ్లచెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం మహాశివరాత్రి తిరునాళ్ల జాతర కమిటీల సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ మార్చి 8 నుండి 12వ తేది వరకు 5 రోజులపాటుజరుగు తిరునాళ్ల జాతర బ్రహ్మోత్సవాల కార్య క్రమాలలో కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర ప్రసాదములు అమ్ముకునేందుకు హక్కుపొందుటకు ఈనెల 7వ తేది ఉదయం 11గం.లకు ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలంపాటకార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి, శ్రద్ధ ఉన్న వ్యాపారులంతా పాల్గొని హక్కు పొందే పాటలను దక్కించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జాతరకమిటీల సభ్యులు, అభివృద్ధి కమిటీల సభ్యులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

మేళ్లచెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన కార్మికసభలో సిఐటియు, కార్మికసంఘ బాధ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వాల్‌పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వినతిపత్రాలు, సమ్మె నోటీస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఖాసింసైదా, దస్తగిరి, మదార్, లక్ష్మి, సైదమ్మ, జానీతోపాటు పెద్ద సంఖ్యలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## మహిళ జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో బంగారు పతకంను సాధించిన కృష్ణవేణి

మేళ్లచెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువుకు చెందిన పసుపులేటి కృష్ణవేణి జాతీయ జూనియర్ మహిళ కబడ్డీ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి మహిళక్రీడాకారిణి కృష్ణవేణి సోమవారం బంగారు పతకం సాధించింది. హైదరాబాద్‌లోని బాచుపల్లిలో ఈనెల 1 నుండి 4వ తేది వరకు జరిగిన జాతీయ జూనియర్ మహిళ కబడ్డీ పోటీలలో కృష్ణవేణికి బంగారు పతకం, జాతీయస్థాయి బహుమతి దక్కడంపట్ల రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీషయాదవ్, మేళ్లచెరువు ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, తహసిల్దార్ పోలేని జ్యోతితోపాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళ కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు, సీనియర్ క్రీడాకారులు కృష్ణవేణిని అభినందించి ఆశీర్వదించి సత్కరించారు.

## ఘనంగా స్వయంభు శంభులింగమునకు రుద్రాభిషేకములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఆలయంలోవేంచేసియున్న స్వయంభు శివపార్వతులకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిళ్వార్చనలు, హారతులు, అన్నప్రసాదవితరణ, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నరసింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి కూతురు, అల్లుడు రాచర్ల సతీష్ కావ్యల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నేరేడుచర్లలో నిరుపేద మహిళలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మేడారం గ్రామానికి చెందిన నిరుపేద మహిళలు బీమన సైదమ్మ, ఏమోరి సీతమ్మలకు బియ్యం, నిత్యావసర సరుకులతోపాటు ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్‌రావు రూ.500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాచకొండ విజయలక్ష్మి, మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, గరిణె అరుణకుమారి, పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, కోశాధికారి గరిణె రాధిక, వాసవి క్లబ్‌జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు కందిబండ హరిప్రసాద్, వనిత క్లబ్ మాజీ ప్రధానకార్యదర్శి పొలిశెట్టి సంధ్య, మాజీ కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, భువనగిరి కళావతి శ్రీరామ్, ధనలక్ష్మి, గరిణె అనూరాధ, రాచకొండ పావని, కట్టమూరి విజయ, ఏచూరి పద్మ, చిత్తనూరి సమంత తదితరులు పాల్గొన్నారు.

# పదిరోజులు ఎడమకాలు నీటిని విడుదల చేయాలి

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో బోర్లు బావుల కింద సేద్యం చేసిన వరి పంటలు పొట్ట ఈత దశలో ఉన్నాయని, భూగర్భ జలాలు పడిపోవడం వలన బోర్లు, బావులలో నీరులేక పంటలు ఎండిపోతున్నాయని సీపీఐఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలో ఎత్తిపోతల పథకాల పరిధిలో ఎండిపోయిన వరి పొలాలను పశువులకు, జీవాలకు మేపుతున్న పంటలను పరిశీలించి గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారం పదిరోజుల పాటు ఎడమ కాల్వ నీరు ఇచ్చినట్లయితే పంటలకు తడులతో పాటు బోర్లు, బావులలో నీరు వృద్ధి చెంది భూగర్భ జలాలు పెరిగే పరిస్థితి ఉంటుందన్నారు. దీంతో పాటుగా ఇప్పటికే ఆయకట్టు పరిధిలోని గ్రామాలలో త్రాగు నీటికి ఇబ్బంది ఏర్పడుతుందని, రైతులకు సంబంధించిన బోర్లు బావులు పూర్తిగా ఎండిపోవడంతో నీటి ఎద్దడితో సాగుచేసిన వరి పంటలు ఎండి పోగా పశువులు జీవాలను మేపుకుంటున్నారాన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం స్పందించి వారం, పది రోజులపాటు ఎడమ కాల్వ నీరు విడుదల చేయకపోతే వేసిన వరి పంటలు ఒక్క ఎకరం కూడా చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి వారం, పది రోజులపాటు సాగర్ ఎడమ నీటి విడుదలను పొడిగించాలని కోరారు.



## అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాలు లేక ఇక్కట్లు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా లేకపోవడంతో పిల్లలు, తల్లిదండ్రులు, మహిళలు ఇక్కట్లకు గురవుతున్నారు. సుమారు సంవత్సరం నుండి ఈ కేంద్రంలో ఆయా లేకపోవడంతో అంగన్‌వాడీ టీచర్ పుష్ప ఒక్కరే కేంద్రాన్ని శుభ్రం చేయడం, పిల్లలను కేంద్రానికి తీసుకురావడం, ప్రభుత్వం సరఫరా చేసే ఆహార పదార్థాలను పంపిణీ చేయడం తదితర పనులు ఒక్కరే చేసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో ఇక్కడ ఆయాగా పనిచేసిన వారిని రాజీవ్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి డిప్యూటేషన్ మీద పంపి మరొక ఆయాను నియమించకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించేసహాయ సహకారాలు సక్రమంగా అందించలేకపోతున్నారు. ఉన్నతాధికారులు గమనించి వెంటనే ఆయాను నియమించి విద్యార్థుల, తల్లిదండ్రుల, మహిళల ఇక్కట్లు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# దండ మనోహర్‌రెడ్డికి ఘన సన్మానం

పెద్దవూర, ఫిబ్రవరి 5:

గ్రామంలోని ప్రజలు నాకు సహకరించడం వల్ల గ్రామాన్ని అభివృద్ధి చేశానని మాజీ సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి అన్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం ఐదేళ్ల ప్రజలు సహకరించినందుకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సోమవారం పర్వేదుల గ్రామపంచాయతీ సర్పంచ్ దండ మనోహర్ రెడ్డి గారికి మరియు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లకి, పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ పర్వేదుల పాల్తీ శ్రీను నాయక్, దండ శ్రీనివాస్ రెడ్డి,పిఆర్‌టియు మండల అధ్యక్షులు దండ వీరారెడ్డి, వేశాల శ్రీను పులిచర్ల సర్పంచ్ నాగయ్య మరియు ప్రముఖులు వెంకటయ్య గౌడ్, దండ రంగారెడ్డి, షేక చాంద్ కో ఆప్షన్ బషీర్, పర్వేదుల స్కూల్‌టీచర్లు, కార్యదర్శి సాదిక్ మరియు గ్రామయువకులు, గ్రామపెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# మంగమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బాల్య మిత్రులు

తుంగతుర్తి, ఫిబ్రవరి 5:

సూర్యపేట జిల్లా తుంగతుర్తి మండలం కొత్తగూడెం నివాసి వల్లపు మంగమ్మ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. వారి కూతురు వల్లపు రేణుక గారి బాల్య మిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి వంతు ఆర్థిక సాయంగా 11,500 రూపాయలు అందజేసారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభాకర్ బాల్య మిత్రులు ఉప్పుల రాజు, చాగంటి వినోద్, మల్లెపాక లెనిన్, వర్దెల్లి రాము, ఆలకుంట్ల సంపత్. గణేష్, లింగరాజు, ప్రశాంత్, సరిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# బోడ మల్లేష్‌కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూరు పట్టణంలోని 2వ వార్డు ప్రెసిడెంట్ శ్రీనివాస్ కుమారుడు బోడ మల్లేష్ ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్ర, కొనతం యాకోబు రెడ్డి, మండల పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, కళ్యాణ్, చక్రవర్తి, ఓయూ జేఏసీ నాయకులు మర్రి అనిల్, కో ఆప్షన్ సభ్యులు ఘనగాని నరసింహ, మహిళా నాయకురాలు దబ్బెటి శైలజ, మల్లము అనిత, కట్ట ఇంద్రజ్యోతి, కందుల విక్రం, క్రాంతికుమార్ రెడ్డి, పురుగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా నాతి శ్రీనివాస్ గౌడ్

నాగారం, ప్రభాతవార్త:



నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా నాతి శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ తెలిపారు. ఉపాధ్యక్షుడు ఈదుల విజయ్, ప్రధాన కార్యదర్శి రాచకొండ వరశు రాములు, కోశాధికారి వడ్డే గణేష్, కోఆర్డినేటర్ తాడోజు అజయ్, సోషల్ మీడియా నాతి కర్ణాకర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాద మహేష్ గౌడ్, మండల అధ్యక్షుడు మోదాల విజయ్ రాము, శ్రీశైలం, సాయి, లక్ష్మణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌ను కలిసిన అజీజ్‌పాషా

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్‌పాష సోమవారం హైద్రాబాద్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా అజీజ్‌పాషా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 50 రోజుల్లో నే మోడల్ కాలనీ పేదల గృహాల నిర్మాణానికి, నియోజకవర్గంలోని చివరి భూముల రైతులకోసం కోట్లాది రూపాయలతో లిఫ్ట్‌లు మంజూరు చేసిన ఘనత మీదేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కు తెలిపారు. రాబోయే రోజులలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ నియోజకవర్గానికి మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# గృహజ్యోతి విద్యుత్ పథకానికి ఆధార్, రేషన్‌కార్డు తప్పనిసరి

## - డీఈ ఎన్.వెంకట కృష్ణయ్య

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో గృహజ్యోతి విద్యుత్ పథకం కింద 200 యూనిట్లలోపు పేదవర్గాలు సేవలు పొందడానికి విద్యుత్ సిబ్బంది ఇంటి వద్ద కు మీటర్ రీడింగ్ వచ్చే ఆపరేటర్లకు తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డులు చూపించి వాటిని సర్వీస్ నెంబర్‌తో అనుసంధానం చేసుకోవాలని హుజూర్‌నగర్ విద్యుత్ డీఈ ఎన్. వెంకట కృష్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేదవర్గాల సంక్షేమంలో భాగంగా కల్పిస్తున్న గృహజ్యోతి విద్యుత్ పథకా నికి అర్హులైన వారంతా రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులతో సర్వీస్ నెంబర్‌లకు అనుసంధానం చేసుకోవడంతోపాటు ఇండ్లల్లో కిరాయికి ఉన్న అద్దెదారులకు కూడా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉంటే ఈ పథకానికి అర్హులని అన్నారు. ఒక ఇంటిలో ఒక సరీ్వస్‌కు మాత్రమే 200 యూనిట్లలోపు ఉచిత గృహజ్యోతి విద్యుత్ పథకం వర్తిస్తుందని అన్నారు.

# కోరిన కోరికలు తీర్చే తిరుపతమ్మ తల్లి

వేములపల్లి ప్రభాతవార్త:



భక్తుల కోరిన కోరికలు తీర్చే తల్లి తిరుపతమ్మ అని వంగాల వెంకటేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో తన నివాసంలో తిరుపతమ్మ గోపయ్య స్వాములకు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరుపతమ్మ గోపయ్యలకు నైవేద్యాన్ని సమర్పించి, తిరుపతమ్మ స్వాములకు అల్పాహార వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుపతమ్మ గోపయ్య స్వాముల దీవెనలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. తిరుపతమ్మ స్వామి ఆజ్ఞ అనుగ్రహం ప్రతి ఒక్కరికి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు బంటు ఎల్లయ్య, సొల్లేటి మధునాచారి, నార్ల అజయ్, నిమ్మనగోటి మంగయ్య, గౌరోజు అశోక్, దామెర్ల దేవయ్య, దామెర్ల తిరుమలేష్, దేశబోయిన అనిల్, దామెర్ల అంజయ్య, దామెర్ల నాగయ్య, పెరమాండ్ల సంపతన, దుగ్గె జానయ్య, బచ్చు చిర్రబోయిన సతీష్, మేకల మంజుల స్వాములు తదితరులు పాల్గొన్నారు.




# సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కృష్ణా ప్రాజెక్ట్ నిర్వహణ బాధ్యతలు కేంద్రానికి అప్పగించడాన్ని నిరసిస్తూ సోమవారం నందిపహాడ్ జంక్షన్ వద్ద బిఆర్ఎస్ నాయకులు సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్ చేతగాని పాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు అమరేందర్‌రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అమిత్‌రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, ఎండి షోయబ్, వీరకోటిరెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా స్పెషలాఫీసర్ మౌనిక

అవంతీపురం(మిర్యాలగూడరూరల్), ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



సర్పంచుల పదవీకాలం ముగియడంతో సోమవారం మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామ స్పెషల్ ఆఫీసర్‌గా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గాయత్రిరెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మహేష్‌ల ఆధ్వర్యంలో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం మౌనిక మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీరా జ్యోతి, పద్మ, అరుణ, లక్ష్మి, సైదమ్మ, యూనీస్, సైదులు, ధర్మారావు, మోహన్, అంగన్‌వాడీ టీచర్లు అంజలి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యులను కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో పదవ తరగతి విద్యార్థినిల ఆత్మహత్య కారకులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని గొర్రెల మేకలపెంపకందారుల సహకార సంఘాల జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఒకే గదిలో ఉంటూ ఆత్మహత్యకు పాల్పడిన కోడి భవ్యశ్రీ, గాదె వైష్ణవిల ఒంటిపై గాయాలు ఉండడం పలు అనుమానాలకు తావిస్తోందని, ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి ఆత్మహత్యకు కారణాలు సేకరించి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు.

# రోడ్డు వెంబడి ఉన్న గృహాలను తొలగించుకోండి

మోత్కూర్ ప్రభాతవార్త:

కమీషనర్ ఆదేశానుసారం మెత్కూర్ పురపాలక సంఘ పరిధిలో రోడ్డు వెంబడి గృహాలు తొలగించుకొని గృహ యజమానులకు గృహాలు తొలగించుకోవాల్సిందిగా మున్సిపల్ సిబ్బంది ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ.. యజమానులు త్వరగా తమ యొక్క గృహాలను తొలగించుకుంటే రోడ్డు పనుల నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందని తెలిపారు. లేనియెడల మున్సిపల్ సిబ్బందిచే మీ యొక్క కట్టడాలని తొలగించబడుతుందని తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## ఎడమ చంద్రారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ మట్టిపల్లి సైదులు

మోతె,5ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

విద్యార్థిని,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎడమ చంద్రారెడ్డి స్మారక ఫౌండేషన్ చైర్మన్ మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం ఆన్‌రూట్ యాప్ నిర్వాహకులు ఎన్నారై సురకంటి ఉదయ్ సహకారంతో ఎడమ చంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా 16వేల రూపాయల విలువగల ప్యాడ్లు, పెన్సిల్స్, నోట్‌బుక్స్,స్కేల్ తదితర విద్యార్థులకు అవసరమయ్యే సామాగ్రిని 80మంది పదవ తరగతి విద్యార్థులకు ,మోతె హైస్కూల్,కస్తూరిబా హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతె గ్రామానికి చెందిన ఎడమ చంద్రారెడ్డి ఎంతో కృషి చేశారన్నారు.ప్రజలందరికీ విద్య,వైద్యం ఉపాధి దొరికినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అందరూ చదువుకున్నప్పుడే ఆర్థిక అసమానతలు తొలగి నూతన సమాజ నిర్మాణం అవుతుందని 34 సంవత్సరాల క్రితం ఎడమ చంద్రారెడ్డి చెప్పారని, ఆయన ఆశయ సాధనకోసం ఎన్నారై సురకంటి ఉదయ్ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు



చేయాలని కోరారు. విద్యార్థు ఉదయ్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదివి సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా స్కూల్ ఎస్‌ఓ ధనలక్ష్మి, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు శోభారాణి,ఫౌండేషన్ సభ్యులు గుంటగాని యేసు, దోసపాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యం,దోసపాటి చిన్న శ్రీను, సందరి, ఆన్ రూట్ యాప్ తెలంగాణ ఇన్చార్జ్ బి. నాగలక్ష్మి, ఏపి ఇన్చార్జ ఎస్. భవాని , తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## తక్కువ ఎత్తులో చక్కర్లు కొడుతున్న విమానం

మోతె,5ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



మోతె ప్రాంతంలో గత వారం రోజులుగా ఓ విమానం తక్కువ ఎత్తులో చక్కర్లు కొట్టడంతో మండల ప్రజల్లో చర్చనీయాంశం అయ్యింది. ప్రతి రోజు నాలుగు నుండి ఐదు సార్లు హైదరాబాద్ వైపునుండి ఖమ్మం వైపు వెళ్లడం,మళ్లీ తిరిగి వెళ్లడం, ఇంకోదఫా ఈ ప్రాంతంలోనే చక్కర్లు కొడు తుండటంతో జనం ఆసక్తిగా తిలకిస్తున్నారు. దక్షిణమధ్యరైల్వే ఆధ్వర్యంలో డోర్నకల్‌నుంచి గద్వాల్ వరకు కూసుమంచి , పాలేరు , మోతె, సూర్యాపేట భీమవరం, నల్లగొండ, నాంపల్లి, కల్వకుర్తి వనపర్తి,భూత్పూర్ మీదుగా చేపట్టనున్న కొత్త లైను, డోర్నకల్ నుంచి నేలకొండపల్లి, కోదాడ, హుజూర్‌నగర్ మీదుగా మిర్యాలగూడ వరకు చేపట్టనున్న మరో రైల్వే లైన్ల నిమిత్తం విమానం ద్వారా సర్వే చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## చోరీకి గురైన గ్రామ పంచాయతీ స్కీం బోర్ వైర్

పెన్‌పహాడ్,5ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



గ్రామ పంచాయతీ స్కీం బోర్ కేబుల వైర్ చోరీకి గురైన సంఘటన మండల పరిధిలోని దుబ్బ తండ గ్రామంలో సోమవారం చోటు చేసు కుంది. గ్రామ పంచాయతీ కా ర్య దర్శి గూగులోతు శివనాయక్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం గ్రామస్తులకు స్కీం బోర్ ద్వారా మంచినీటిని సరఫరా చేయడం కోసం గ్రామ పంచాయతీ సిబ్బంది వెళ్లి చూడగా, మోటార్ వద్ద ఉన్న కేబుల్ వైరును గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డ ఆనవాలు ఉన్నాయని ,వెంటనే ఈ విషయాన్ని గమనించి ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీ స్కీం బోర్ల వద్ద మోటార్లకు కేబుల్ వైర్లకే రక్షణ లేకపోతే రైతుల మోటార్లకు రక్షణ ఎలా ఉంటుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్పించుకొని చోరీకి పాల్పడ్డ వ్యక్తులకు గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శి కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం


నిడమనూరు, ఫిబ్రవరి 05, (ప్రభాతవార్త):



నిడమనూరు మండలం తుమ్మడం ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే సమయంలో ఉపాధ్యాయులతో పంచుకున్న తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యుగంధర్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశం, వెంకటయ్య, సుందర్, దీక్షితులు, సాగర్‌రావుతో పాటు ప్రధానోపాధ్యాయులు వెంకన్న, పూర్వ విద్యార్థులు గడ్డం సత్యనారాయణరెడ్డి, పగిళ్ల శ్రీనివాస్, జానయ్య, మధుకుమార్, ప్రేమలత, వెంకన్న, గంగుల శ్రీను, దుర్గ, పద్మ, సత్యం, సైదిరెడ్డి, వెంకటరెడ్డి, లక్ష్మీకాంతం, సైదాచారి తదితరులు ఉన్నారు.

## ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

మోతె,5ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



తన స్థలం ఆక్రమించుకున్న వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితుడు మోతె గ్రామానికి చెందిన ఎల్లంకి హరిప్రసాద్ సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. గతంలో ప్రభుత్వం సర్వే నెంబర్ 238లో 5 సెంట్ల భూమి ఇచ్చింది. అట్టి స్థలాన్ని సోమపంగు సురేష్ అనే వ్యకినత అందులో గుడిసె వేసుకుని ఆక్రమించుకున్నాడని, తన తగ్గర ఏదైనా ఆధారాలు ఉంటే తీసుకురావాలని చెబుతూ తనకు సైదులు అనే వ్యక్తి అమ్మాడని ఆక్రమణదారుడు తెలిపాడని బాధితుడు వివరించారు. ఈ విషయం పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించడం జరిగిందని బాధితుడు తెలిపారు. స్థానిక రెవన్యూ ,పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానన్నారు. అధికారులు తన దగ్గర ఉన్న ఆధారాలు చూపించమంటే చూపానని, కొంతమంది వ్యక్తులు ఆధారాలు లేకుండా నాపై అసత్య కథనాలు రాసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయాడు.తన దగ్గర ప్రభుత్వం ఇచ్చిన పట్టా ఉందని, కావున అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితుడు పత్రికాముఖంగా కోరారు.

## భయాన్ని గెలిస్తేనే విజయం లభిస్తుంది

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త



భయాన్ని గెలిస్తేనే విజయం లభిస్తుందని ఇంపార్ట్ ట్రైనర్ అండ్ మోటివేషనల్ స్పీకర్ ఆశీకుమార్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ వుడ్ హైస్కూల్‌లోసోమవారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా మోటివేషనల్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ చాలా భయాలు మనం ఊహించుకుంటే వచ్చేవే వాటి నుంచి ఎలా బయటపడాలో తెలుసుకొని విజయతీరాలకు చేరాలన్నారు. ముఖ్యంగా పబ్లిక్ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో కలిగే భయాన్ని, ఆందోళనను ఎలా దూరం చేసుకోవాలి, రీడింగ్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్ మెరుగుపరుచుకుంటూ పరీక్షలకు ఎలా ప్రిపేర్కావాలి అనే విషయాలను తెలుసుకోవాలన్నారు. పరీక్షల సమయంలో పరీక్షహాల్‌లో మరియు పరీక్ష అయిపోయాక ఉండే మానసిక సంఘర్షణను ఎలా అదుపు చేసుకోవాలి, పాజిటివ్ థింకింగ్‌తో సమయం విలువ తెలుసు కొని దాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకుపోయి విజేతలుగా మారాలన్నారు. ఒంటరి సమయాల్లో మనల్ని మనమే మోటివేట్ చేసుకోవాలని, జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను తట్టుకుంటేనే విజయశిఖరాల్ని చేరుకోవచ్చన్నారు. ప్రతి విద్యార్థి జ్ఞానాన్ని పెంచుకోవాలని వివరించారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం, వారిపట్ల వినయంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌వుడ్ స్కూల్ కరస్పాండెంట్ మల్రెడ్డి, ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

పెన్‌పహాడ్,5ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులు మండల విద్యాధికారి నకెరకంటి రవికి సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటి సభ్యులు రణపంగ కృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులను బానిసత్వంలోకి నెట్టివేసే 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని,మధ్యాహ్న భోజన స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ వాటాలు అమ్మడం, ప్రైవేటీకరణ చేయడం ఆపాలని,కేంద్ర స్కీంలకు బడ్జెట్ తగ్గించొద్దని,స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని , కనీస వేతనం అమలు చేయాలని కోరారు.అన్నిరకాల ఆహార వస్తువులపై జీఎస్టీని ఉపసంహరించాలని సామాజిక భద్రత కల్పించాలని, ప్రమాదబీమా, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ఆయన కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, శ్రావణి, మానస, అమ్మని,ధనలక్ష్మి, కోటయ్య, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి మంత్రి ఉత్తమ్

మోతె,5ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



సాగర్‌లో నీటి ఎద్దడి ఏర్పడినప్పటికీ రైతుల శ్రేయస్సుకొరకు సాగర్ ఎడమకాలువ ద్వారా నీటిని విడుదల చేసినందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని నరసింహాపురం బ్రిడ్జి వద్ద మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, నరసింహాపురం గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మేటి అశోక్ రెడ్డి,ఉరుగొండ సర్పంచ్ మామిడి అనిత వెంకటేశ్వర్లు గౌడ్, మండల యూత్ అధ్యక్షులు వెలుగు వీరన్న, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్ గౌడ్ యట సైదులు, గ్రామాల రైతులు, నరసింహాపురం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

*వలిగొండ, ప్రభాతవార్త :*

మండలంలోని సంకిశాల గ్రామానికి చెందిన నాళ్ళ రంగయ్య తల్లి నాళ్ళ అందమ్మ అనారోగ్యంతో మృతిచెందగా యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పి.వి.శ్యాంసుందర్‌రావు సౌజన్యంతో సమకూర్చిన రూ.10వేల



ఆర్థిక సహాయాన్ని బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు మంగ జగన్ రంగయ్యకు అందించారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ పైళ్ళ సంధ్యారాణి ఉపేందర్‌రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ ఉపసర్పంచ్ మైసొళ్ళ మత్స్యగిరి, దోగివర్తి సంతోష్, మారోజు అనిల్‌కుమార్, గుమ్మి సాయిరెడ్డి, మురళి, మోహన్‌రెడ్డి, చొక్క బుచ్చిరెడ్డి, గూడూరు వెంకట్‌రెడ్డి, కొండె కిష్టయ్య, కాటేపల్లి ఉపేందర్, మంగ బాలయ్య, లక్ష్మీనారాయణ, జెట్ట యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*వలిగొండ, ప్రభాతవార్త :*

మండలంలోని కంచనపల్లి ఆవాస గ్రామం ఎడుఒమట్లబాయి నివాసి సాదు జంగారెడ్డి బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. ఉప్పల్‌లో కారు సర్వీసింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. కాగా ఆదివారం అతని చిన్న కుమారుడు సాదు చంద్రశేఖర్‌రెడ్డి (23) బైక్‌పై మండలంలోని మర్లపాడు గ్రామానికి సొంత పని నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో బీబీనగర్ మండలం గూడూరు టోల్‌గేట్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడిక్కడే మృతిచెందగా స్థానిక ఎస్సై యుగేందర్‌గౌడ్ మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. మృతుని తండ్రి జంగారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. స్వగ్రామం కంచనపల్లిలో కుటుంబసభ్యులు సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు.



## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

*వలిగొండ, ప్రభాతవార్త :*

ఉరి వేసుకుని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని వెల్వర్తి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు పసల సతీష్‌కుమార్ (22) మద్యానికి బానిసై తన వ్యవసాయ భూముల్లో చెట్టుకు ఉరి వేసుకుని మృతిచెందాడని, మృతుని భార్య, భాగ్యరేఖ, తండ్రి బాలస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని అన్నారు.



## రాబోవు వేసవికాలంలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

రాబోవు వేసవికాలంలో మంచినీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్‌లు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన



సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ.. మండలంలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాబోవు వేసవికాలంలో మంచినీటి సమస్య రాకుండా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలోని పలు సమస్యలను పరిష్కరించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మానే ఉమాదేవి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, కార్యాలయ పర్యవేక్షకులు ఇన్నారెడ్డి, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, మోహన్ బాబు, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, బోళ్ల కనక లక్ష్మీ, కోఆప్షన్ సభ్యుడు రహమద్ షరీఫ్, మండల అధికారులు, గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను ఆహ్వానించిన మంచాల వీరేశం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు మంచాల భద్రయ్య చిన్న కుమారుడు మంచాల ప్రణయ్ వివాహ మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను సోమవారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు బీఆర్ఎస్ నాయకులు మంచాల వీరేశం అందజేశారు. ఈనెల 18వ తేదీన పటాన్ చెరువులో జరిగే వివాహానికి ఆహ్వానించారు. వెంట సట్టు తిరుమలేష, రాజాపేట పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు బెడిద వీరేశం, ఎర్ర గోకుల జస్వంత్, ఉపాధ్యక్షులు రేగు సిద్దులు తదితరులు పాల్గొన్నారు.




# యాదాద్రి భువనగిరి వార్త

## అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న భజనలు

### -మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో హరే రామ నామ సంకీర్తన

*రాజాపేట ప్రభాతవార్త:*

అత్యంత భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని అత్యంత మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ



సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ



సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రసాదదాత మంచాల భద్రయ్య కవిత పుణ్య దంపతులు ప్రసాద దాత. ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాల్ల శేఖర్, బల్ల దామోదర్, రాపోలు రాంచంద్రారెడ్డి, బీర్రు సుదర్శన్, బెజుగం శేఖర్, కూనూరు బిక్షపతి, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, బీర్రు శ్రీను, వెంట వెంకటేశం, భద్రప్ప, ఎక్కడదేవి నర్సింలు, బీర్రు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు.

## కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీమెటీరియల్స్ పంపిణీ

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరన్ సహకారంతో జడ్పీహెచ్ఎస్ పల్లెర్ల ఎస్ఎస్‌సీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు డీ.స్వామి చేతులమీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీ.స్వామి మాట్లాడుతూ .. మనిషి జీవితంలో మహోన్న తుడుగా ఎదగాలంటే విద్య ఒక్కటే ఆయుధం అంటూ మా పాఠశాల విద్యార్థులకు ఇచ్చినందుకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్‌కు దాని కోసం కృషిచేసిన కే.భాస్కర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటనర్సమ్, షమీమ్, శరీష, వెంకటేశం, కలీం, లక్ష్మణ్, విజయ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఐలమ్మ స్ఫూర్తితో చట్టసభల్లో బిసిల వాటా సాధించాలి

## ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపు



ప్రభాతవార్త- బాలసముద్రం:

పీడిత ప్రజల పక్షాన నిలబడి ఆనాటి నిరంకుశ పాలనపై వీరోచిత పోరాటం చేసిన యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో చట్టసభల్లో బిసి వాటా సాధించాలని ఆల్ఇండియా ఓబిసి జాక్చైర్మన్ పిలుపునిచ్చారు. చట్టసభల్లో బిసి వాటా సాధించడం కోసం తలపెట్టిన మహాపాదయాత్ర విజయవంతం చేయడం కోసం 4వ రోజు సాగుతున్న సన్నాహక యాత్రలో భాగంగా సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళ్లు అర్పించి స్థానియ నాయకులతో మాట్లాడి పాదయాత్ర విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల సామాజిక రంగాల్లో మేమంత మందిమో మాకంత వాటా కావాలని పోరాటం చేస్తున్న బిసిలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కలిగి అభివృద్ధి చెందాలంటే చట్ట సభల్లో వాటతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు చట్టసభల్లో వాటా ద్వారానే సకల సామాజిక రంగాల్లో న్యాయం జరుగుతుందని, అభివృద్ధి ప్రణాళికలు రచించే చట్టసభల్లో వాటా లేకుండా అభివృద్ధి సాధ్యంకాదని అన్నారు. చట్టసభల్లో బిసి వాటా సాధించడం కోసం త్వరలో చేపట్టనున్న మహాపాదయాత్రలో బీసీలతో పాటు వివిధ సామాజిక సంఘాలు, ప్రగతిశీల వాదులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రను మహబూబనగర్ జిల్లా బహుజన వీరుడు పండుగ సాయన్న వద్ద ప్రారంభమై బహుజన ఉద్యమం సాగించిన నల్లగొండ జిల్లా బెల్లి లలితక్క, మారోజు వీరన్న, వరంగల్ జిల్లా దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న లాంటి అమరవీరుల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీల వాట సాధించాలని అన్నారు. చట్టసభల్లో వాట కోసం జరిగే మహాపాదయాత్రలో విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ఇండియా ఓబిసి వైస్ చైర్మన్ వెలుగు వనిత మాట్లాడుతూ భారతదేశంలో అన్ని వర్గాల ప్రజల్లో అత్యధికంగా దోపిడికి అవమానానికి గురవుతుంది బీసీలే అని, ఎస్సీ ఎస్టీలకు ఆదిపత్య వర్గాలకు రిజర్వేషన్లు ఉన్నాయని బీసీలకు రిజర్వేషన్లు లేవని రెండు శాతం ఏదలున్న ఆధిపత్య వర్గాలకు పదిశాతం ఇబిసి రిజ్వేషన్లు కల్పించి బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మహిళా బిల్లులో బిసి వాటా పెట్టాలని ఐక్య ఉద్యమాల ద్వారా మహిళా బిల్లులో బిసి వాటా సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ఇండియా ఓబిసి వైస్ చైర్మన్ పటేల్ వనజ, హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, నాయకులు చాపర్తి కుమార్, గాద్దె, ఏటిగడ్డ అరుణక్క, సూరారావు రమారెడ్డి, బత్తుల రామనర్సయ్య, కొంగ నరహరి దుబ్బకోటి అంజనేయులు, కే.విజయ్కుమార్, పర్వత సతీష్కుమార్, డా.పరికిపండ్ల అశోక్, కామగోని వెంకటేశ్వర్లు, పొలాస సోమన్న, సంగి వెంకన్న, చిట్యాల సమ్మక్క మొత్కుపల్లి విజయ్, బొట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి పరిశీలన

## వివిధ రాజకీయ పార్టీల, ప్రతినిధుల సమక్షంలో పర్యవేక్షణ

## వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య





పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

2024లో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో వినియోగించనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు సంబంధించి ఫస్ట్‌లెవల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సి) నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. సోమవారం వరంగల్ ఎనుమాముల మార్కెట్ యార్డులో భద్రపరిచిన వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల ఈవిఎంలను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో తెరవడం జరిగిందన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేటినుంచి ఈనెల 14 వరకు ఈవిఎం, వివి ప్యాడ్‌లను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ తనఖీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎఫ్ఎల్‌సి ప్రక్రియను సిసి కెమెరాలతో రికార్డు చేస్తున్నట్లు తెలిపారు. ఎనినకల కమిషన్ ఈ ప్రక్రియను లైవ్ వెబ్‌కాస్టింగ్ ద్వారా చూసేలా ఏర్పాటు చేశామన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి నోడల్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఎఫ్ఎల్‌సి నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఈవిఎంలలో సాంకేతిక లోపాలను నిపుణులు పరిశీలిస్తారని అన్నారు. ఈవిఎంలో సాంకేతిక లోపాలను నిపుణులు పరిశీలిస్తారన్నారు. ఈవిఎంల గోడౌన్‌ల వద్ద ఎఫ్ఎల్‌సి నిర్వహణ ఏర్పాట్లు, బందోబస్తు, వెబ్‌కాస్టింగ్‌ను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోజు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎఫ్ఎల్‌సి ప్రక్రియ కొనసాగుతుందని, ఈవిఎం గోడౌన్ ప్రాంగణంలోకి రాకపోకలను నియంత్రించేలా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశామన్నారు. పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత మాత్రమే గుర్తింపు కార్డులు ఉన్న వారిని ప్రాంగణంలోకి అనుమతిస్తారని స్పష్టం చేశారు. మొబైల్ ఫోను, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించేది లేదన్నారు. ఎఫ్ఎల్‌సిలో పాల్గొని సిబ్బందికి భోజన, ఇతర సౌకర్యాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డిఆర్ఓ వాసు చంద్ర, ఏసిపి సతీష్‌బాబు, ఎన్నిల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐఎన్‌సి నుండి మీసాల ప్రకాశ్, ఈవి శ్రీనివాస్, టిడిపి నుండి శ్యామ్, వైసిపి నుంచి రజనికాంత్, ఎఐఎంఐఎం నుండి ఫైజుల్లా, బిఎస్‌పి నుంచి అనిల్ కుమార్, ఐబిపి పరంజ్యోతి, తహసీల్దార్లు, ఇంజనీర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏనుమాముల మార్కెట్‌ను సందర్శించిన తెలంగాణ రైతు సంఘం

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కూరపాటి వెంకట నారాయణ, కాసర్ల రాంరెడ్డి, సోమ రామమూర్తి, సంఘం జిల్లా నాయకులు ఊరటి, అంశాల రెడ్డి, మోకిడి పీరయ్య, బళ్ల ఎల్లయ్య, ఒక కమిటీగా ఏర్పడి వరంగల్ మార్కెట్‌యార్డులోని మిర్చి యార్డును సందర్శించారు. మిర్చి కొనుగోలు విషయంపై రైతులను విచారించడం జరిగింది. ఈ సంవత్సరం వాతారవణం పరిస్థితులు అనుకూలించకపోవడం వలన పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని, పెట్టుబడి భారం పెరిగిందని, మార్కెటల్లో ఆశించిన ధర రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర జిల్లాల నుండి రైతులు ఇక్కడికి రావడం, ఇతర మార్కెట్‌లో ధర స్థిరంగా లేకపోవడం వల్ల ఇక్కడి వ్యాపారులకు అవకాశంగా మారి వారు చెప్పిన ధరకే రైతులు పంటను అమ్ముకోవలసిన దుస్థితి నెలకొంది. ఈ పరిస్థితికి విసుగుబోయిన భూపాలపల్లి జిల్లా, ఘనపూర్ మండలం, చిల్పూరు గ్రామానికి చెందిన మహిలా రైతు చిర్ర రమణక్క స్పృహ కోల్పోయారు. వీరు 11 బస్తాల మిర్చి మార్కెట్‌కు తెచ్చారని, ఇక్కడి ధరల పరిస్థితికి ఆమె తీవ్ర ఆవేదనకు లోనై నేలమీద పడిపోయింది. హుటాహుటిన ఆమెను ఎంజిఎంకు చికిత్స నిమిత్తం పంపించారు. ఈ విషయాలతో పాటు ఏనుమాముల మార్కెట్లో మిర్చి కొనుగోలు వ్యవహారం మిర్చి ధర విషయాలు కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మిర్చి రైతులకు న్యాయమైన ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో రైతు కమిషన్ ఏర్పాటు చేయాలి. మిర్చి క్వింటాకు రూ.30వేలతో కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పరిశీలనా బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# రామప్ప దేవస్థానం హుండీ లెక్కింపు

ములుగు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు ఈ నెల 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. రామప్ప దేవాలయం మంటపంలో ఉదయం 11 గంటల వరకు లెక్కింపు ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# అంతరాలు లేని విద్య ప్రజల హక్కు ప్రభుత్వ బాధ్యత

పర్వతగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయాలని ఆహ్వానిస్తూ జడ్పిఎస్ఎస్ పర్వతగిరి, యూపీఎస్ అన్నారం షరీఫ్, యూపీఎస్ రోళ్లకల్లు, పలు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వారికి వైద్య విజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 11, 12 తేదిల్లో ఖమ్మంలో జరిగే ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యాభిమానులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అనంతారంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

పర్వతగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



పర్వతగిరి మండలం అనంతారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఉస్మానియా ఉద్యమ నాయకులు డా.నలిగంటి శరత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భారతదేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని నిర్మించి గొప్ప మేధావిగా పేరున్న అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బిర్రు మహేందర్, చౌటపల్లి పిఏసిఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఆర్టీసి కార్మికుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారానికై ఇందిరాపార్కు హైదరాబాద్‌లో ఫిబ్రవరి 9న ఉదయం 11గంటల నుండి చేపట్టే సామూహిక నిరాహార దీక్షలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల నుండి ఆర్టీసి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న తెలియజేశారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసి వెంటనే అపాయింట్మెంట్ ప్రకటించి ప్రభుత్వ ట్రెజరరీ నుండి ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలన్నారు. వేతన సవరణ వెంటనే అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నింటిని చెల్లించాలన్నారు. ఆర్టీసి ఉద్యోగులందరికి సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వెల్ఫేర్ కమిటీలను రద్దుచేసి యూనియన్‌లను పునరుద్దరించాలని పై ప్రధాన డిమాండ్లపై జరిగే సామూహిక నిరాహార దీక్షకు కార్మికులు అధిక సంఖ్యలో ఇందిరా పార్కుకు వచ్చిన నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ఈదురు వెంకన్న తెలియజేశారు.

## ఫ్యామిలి రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

పెద్దవూర, ఫిబ్రవరి 5:

నాగార్జున సాగర్ నియోజకవర్గం... పెద్దవూర మండలం, పులిచర్ల గ్రామంలో... నూతన శ్రీనిధి ఫ్యామిలి రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథి గా హాజరైన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి.కోటిరెడ్డి నూతన ఫ్యామిలి రెస్టారెంట్‌ను రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయలను కొట్టి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైనఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిని రెస్టారెంట్ నిర్వాహకులు శాలువాలో ఘనంగా సత్కరించారు. నిర్వాహకులను ఎమ్మెల్సీ గారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం ఎంపిపీ భగవాన్ నాయక్, మాజీసర్పంచ్ లు నడ్డి లింగయ్య యాదవ్, శంకర్ నాయక్, నరేష్ నాయక్, జిల్లా నాయకులు రమావత్ రవి కుమార్ నాయక్, మాజీ ఎంపిటీసి లక్ష్మణ్, ఎల్లారెడ్డి, రెస్టారెంట్ నిర్వాహకులు పురుషోత్త ం, చిరంజీవి, సుధాకర్ రెడ్డి, ఎల్లయ్య గౌడ్, చంద్రమౌలి నాయక్, ధన్ పాల్ రెడ్డి, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## వృత్తిదారులకు రూ.5వేల పెన్షన్ మంజూరు చేయాలి

తుంగతుర్తి, ఫిబ్రవరి 5:

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపు మేరకు తుంగతుర్తిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రకోర్ కమిటీ సభ్యులు చింతాబాబు మాదిగ రాష్ట్రప్రధాన కార్యదర్శి పల్లేటి లక్ష్మణ్ మాదిగ హాజరై వంగాల వెంకన్న కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ మేడి పాపన్న నాయకత్వంలో గ్రామగ్రామాన, మండల కమిటీలు పునర్నిర్మాణ కోసం పాపన్న నాయకత్వం బలోపేతం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి డప్పు చెప్పు వృత్తి దారులకు 5000 పెన్షన్ మంజూరు చెయాలని కోరారు. ఏబిసిడి వర్గీకరణ సాధన కోసమే మేడి పాపన్న నాయకత్వం లో మాదిగలు ఏకమై మరో యుద్ధానికి సిద్దం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ, రాష్ట్ర సీనియర్ నాయకులు మరికంటి అంబేద్కర్, పడిదెల రవికుమార్, జిల్లా నాయకులు పోతరాజు వెంకన్న మాదిగ, తడకమళ్ళ వెంకన్న మాదిగ, కిరణ్ రమేష్ రాంబాబు, బొంకూరి శ్రీనివాస్, ఆకారపు రాములు, తారకమళ్ళ సైదులు, రవి, మహేష్, తడకమళ్ళ నాగరాజు, తడకమళ్ళ నవీన్ పాల్గొన్నారు.



## నిజాలను నిర్భయంగా ప్రచురించడంలో వార్త పత్రికది ప్రథమ స్థానం

### -వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కిషోర్

మోత్కూర్ ప్రభాతవార్త:

మున్సిపల్ కేంద్రంలో వార్త 2024 సంవత్సరం క్యాలెండర్‌ను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ,మున్సిపల్ చైర్మన్ తీపి రెడ్డి సావిత్రి మేఘారెడ్డిల చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, వార్తలను నిర్భయంగా రాయడంలో వార్త పత్రిక స్థానం ప్రథమం అని, వార్త పత్రిక ప్రభుత్వానికి, అధికారులకు, ప్రజలకు మధ్య వారధిలో పనిచేస్తుందని కొనియాడారు. వార్త పత్రిక మరింత దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్‌లు చిప్పలపల్లి మహేంద్ర, కొనతం యాకోబు రెడ్డి, మండల పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, కళ్యాణ్ చక్రవర్తి, ఓయూ జేఏసీ నాయకులు మర్రి అనిల్, కో ఆప్షన్ సభ్యులు ఘనగాని నరసింహ, మహిళా నాయకురాలు దబ్బెటి శైలజ, మల్లము అనిత, కట్ట ఇంద్రజ్యోతి, కందుల విక్రం, క్రాంతికుమార్ రెడ్డి, పురుగుల మల్లయ్య పాల్గొన్నారు.



## చెవిటి వెంకన్నకు భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

మోత్కూర్ ప్రభాతవార్త:

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్‌కి ఇవ్వాలని మోత్కూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను పత్రిక సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో ఇటీవల సునిల్ కనుగోలు నిర్వహించిన అన్ని సర్వేల్లో వెంకన్నదే పైచేయి. రెండు ప్రధాన ప్రతి పక్షాలు కూడ బీసీలకు ఇచ్చే ఛాన్స్ ఉన్నందున మెండుగ చెవిటి వెంకన్న యాదవ్‌కి అవకాశాలు. ఎన్ని ఇబ్బందులు ఉన్న పార్టీని వదలకుండా పార్టీ కోసం గాంధీ సిద్ధాంతాలను ఏనాడు విడిచిపెట్టకపోవడం, కాంగ్రెస్ పార్టీ పిసిసి ఏ పిలుపు ఇచ్చిన



సూర్యాపేట సెంటర్‌లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రతిక్షణం ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిర్విరామంగా కృషి చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డిజిటల్ మెంబర్షిప్‌లో నల్లగొండ పార్లమెంటు దేశంలోనే మొదటి స్థానంలో ఉందంటే అందులో చెవిటి వెంకన్న కృషి చాలా ఉందని అన్నారు. ఇలా పార్టీ సైనికునిగా 30 ఏళ్లుగా ఒకే పార్టీలో ఉన్న బీసీ నేత అవడం కలిసొచ్చే అంశం అని, ఏది ఏమైన ఈసారి భువనగిరి పార్లమెంట్ సీట్ చెవిటి వెంకన్న యాదవ్‌కే మెండుగ అవకాశాలు ఉన్నాయంటున్న అధిష్టాన పెద్దలు తప్పకుండా కష్టపడ్డా నాయకునికి న్యాయం చేయాలని అన్నారు.

## ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి: సిఐటియు

చింతపల్లి ప్రభాతవార్త:

కేంద్రంలోని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సార్వతీక సమ్మె గ్రామీణ భారత్ బందులో ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉడుగుండ్ల రాములు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎండి.సర్దార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చింతపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో సమ్మె నోటీస్ అంద జేసి మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్లు ఫారం చేస్తుందని పేరుతో ప్రభుత్వ సంస్థల్లో వంద శాతం వాటాలు తీగ నమ్ముతున్నదని, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ఎన్ఎంపి పాలసీ ద్వారా మౌలిక వసతులను తీజు పేరుతో ప్రైవేట్ కరిస్తుందని, ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్ పెన్షన్ విధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ మాన్యువల్ ఫండ్ సంస్థకు కథ ెపడంతంంద ని, సింగరేణిలో నాలుగు బొగ్గు గనులను వేలం వేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తుందని వారన్నారు.






## మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మోసపూర్తి హామీలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అమలు కాని హామీలు నోటికొచ్చిన మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడుతామన్నారు. అప్పుడే కరెంట్, నీటి కష్టాలు ప్రారంభమయ్యాయని దుయ్యబట్టారు. రైతులకు రైతుబంధు పడలేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆడబిడ్డలు కొట్టుకునే పరిస్తితి రాగా, ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై ప్రజలు తిరగబడుతున్నారని ఆయన తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఈనెల 7న తుంగతుర్తిలోని సిరి ఫంక్షన్ హాల్‌లో జరిగే నియోజకవర్గ సానఇ బీఆర్ఎస్ సన్నాక సమావేశానికి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్, మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి, గూడెపు పరమేష్, బాలెంల అరవింద్, దాసరి బాలరాజు, బైరెడ్డి నర్సిరెడ్డి, సోమిరెడ్డి, గజ్జల రవి, పయ్యావుల రమేష్, పూజారి సైదులు, గుడెపు నరేష్, పోల్లేపాక ఆబ్బులు, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నాగారం, ప్రభాతవార్త:

బ్బనాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన పులుసు రాములు, పులుసు రమేష్‌లు ఇటీవలే మరణించగా సోమవారం తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్ వారి చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇరు కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబసభ్యులకు రూ.5వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య, బండగొర్ల నరేష్, వెంకట్ రెడ్డి, బుక్క శ్రీను, చిత్తలూరి రమేష్, పుష్పరాజ్, వడ్లకొండ వెంకన్న, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోతునారు రేషన్‌కార్డు దుకాణాల ఆకస్మిక తనిఖీ

పెద్దవూర, ఫిబ్రవరి 5:

ఈ కెవైసీ గురించి పులిచెర్ల పోతునారు షాపులును సివిల్ సప్లై డి టి సి ఎస్ గారు ఎండా ముక్తార్ విజిట్ చేయడం జరిగింది. ఈ నెల 28 తరీకు లాస్ట్ తేది ఉన్నది రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ కెవైసీ చేసుకోవాలని వారికి చెప్పడం జరిగింది బ్బ

# బస్టాండ్ పెయింటింగ్ పనులు ప్రారంభం

గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

గూడూరు బస్టాండ్ భవన సముదాయానికి ఎట్టకేలకు సోమవారం నుండి పెయింటింగ్ పనులు ప్రారంభించారు. మరమ్మతుల పనులు పెండింగ్‌లో ఉన్నాయన్న నెపంతో ఈ బస్టాండ్‌లోకి బస్సులు పంపించని పరిస్థితులు ఉండగా ప్రయాణీకులు రోడ్లపైనే బస్సుల కొరకు వేచి ఉంటున్న విషయం తెలిసిందే. బస్టాండ్ ప్రాంగణం పట్టణ నడిబొడ్డున, జాతీయ రహదారి పక్కనే అందుబాటులో ఉన్నప్పటికీ అది ప్రయాణీకులకు ఉపయోగపడకుండా పోతోంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ నిర్లక్ష్యం కొనసాగుతుండగా బస్టాండ్ స్థలం చుట్టు కాంపౌండ్‌వాల్ నిర్మాణంతో పాటు భవన సముదాయానికి, మరుగుదొడ్లు, మూత్ర శాలలకు మరమ్మతుల కొరకు ఆరు మాసాల క్రితం ఆర్టీసి నిధులు విడుదల చేయగా పనులు కొనసాగుతున్న విషయం కూడా తెలిసిందే. ఇందులో కాంపౌండ్‌వాల్ పనులు పూర్తి కాగా మిగిలిన మరమ్మతుల పనులు ముందుకు సాగని పరిస్థితిలో బస్టాండ్ ప్రాంగణాన్ని ఉపయోగంలోకి తేవడంలో ఇంకా జాప్యం కొనసాగుతోంది. ఈ క్రమంలో 'వార్త' దినపత్రికలో ఈనెల 2న 'పనులు పూర్తయేదెప్పుడు..ఉపయోగంలోకి వచ్చేదెప్పుడు!' అన్న శీర్షికన వార్త ప్రచురితమైంది. దీంతో సోమవారం నుండి పెయింటింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఇంకా మూత్రశాలలు, మరుగుదొడ్ల మరమ్మతుల పనులు ప్రారంభం కావాల్సి ఉంది.



మరోవైపు మేడారం జాతర జరిగే రోజులు దగ్గర పడుతుండడంతో క్రమంగా ప్రయాణీకుల రద్దీ కూడా పెరుగుతూవస్తున్నది. గూడూరులో కూడా మేడారం బస్ పాయింట్ ఏర్పాటు చేసే దిశగా మహబూబాబాద్ డిపో అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఈలోగా బస్టాండ్ మరమ్మతుల పనులు పూర్తి స్థాయిలో ముగిస్తేనే ప్రాంగణం ప్రయాణీకులకు ఉపయోగంలోకి రానుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరమ్మతుల పనులకు మళ్లీ బ్రేక్ పడకుండా ముందుకు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా బస్టాండ్ నిరుపయోగంగా ఉంచకుండా, ప్రయాణీకులు రోడ్లపై బస్సుల కొరకు వేచి ఉండకుండా ఇక నుండైనా ఆర్టీసి అధికారులు బస్టాండు వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇక్కడ ఒక కంట్రోలర్‌ను అందుబాటులో ఉంచి అన్ని రకాలుగా బస్టాండ్‌కు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# ఎంపి టికెట్ ఎట్టి వెంకన్నకే ఖరారు చేయాలి

గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ నుండి మానుకోట పార్లమెంట్ నియోజకవర్గానికి మండలంలోని మర్రిమిట్ట గ్రామానికి చెందిన ఆదివాసీ బిడ్డ ఎట్టి వెంకన్నకే టికెట్ ఖరారు చేయాలని ఆదివాసీ జెఎసి జాతీయ చైర్మన్ దాట్ల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర కన్వీనర్ ఈసం సుధాకర్‌లు డిమాండ్ చేసారు. గూడూరులో సోమవారం నిర్వహించిన ఆదివాసీ జెఎసి సమావేశంలో వారు మాట్లాడారు. మానుకోట ఎంపి టికెట్‌ను కాంగ్రెస్ పార్టీ నుండి చాలా యేళ్లుగా ఎస్టీలోని ఒకే వర్గానికి అవకాశం ఇస్తున్నారని, ఈ సారి తప్పనిసరిగా ఆదివాసీ అభ్యర్థి వెంకన్నకే అవకాశం ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో ఆదివాసీల జనాభా 6.80 లక్షల వరకు ఉందని, తమ వర్గానికి ఎంపి టికెట్ ఇస్తే ఆదివాసీ సామాజిక వర్గమంతా ఏకతాటిపై ఉండి తమ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు, బొల్లి సారయ్య, వాగబోయిన చంద్రయ్య, తాటి సునీల్, పడిగె మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్‌లో గిరిజనుల వినతులు

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి పీవో

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పలువురు గిరిజనులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీవో అంకిత్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంగపేట మండలం, మల్లూరు గ్రామానికి చెందిన గిరిజన రైతులు గత సంవత్సరం గిరి వికాసం పథకం ద్వారా బోర్లకు దరఖాస్తులు చేసుకున్నామని, ఇంత వరకు మంజూరు కాలేదని, తక్షణమే మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. తాడ్వాయి మండలం, కాలువపల్లి గ్రామానికి చెందిన సిద్దబోయిన నర్సింగరావు ఇందిర జల ప్రభ పథకం ద్వారా బోరు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన వావిలాల స్వామి సోషల్ వెల్ఫేర్‌డిపార్ట్‌మెంట్ ద్వారా ఎస్సీ, ఎస్టీ యువతకు ఉపాధి పొందడానికి నిర్మించిన షెడ్లకు ఆనుకొని ఉన్న చెరువు శిఖం భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం, లైన్ తండాకు చెందిన భానుదేవ్ సింగ్ సీతానగరంలోని సర్వే నెంబర్ 1/5 నందు 20 కుంటల భూమి అన్యాక్రాంతమైందని, ఇప్పించాలని కోరారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో పట్టం ఉపేందర్ త్వరలో జరగనున్న సమ్మక్క, సారలమ్మ మహా జాతరలో బెల్లం మరియు కొబ్బరి కాయల షాపులను పెంచాలంటూ పీవోను కోరారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు పోడెం రత్నం రొయ్యూరు నుండి తుపాకులగూడెం వరకు గల ఆర్‌అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే పలువురు గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరగా, స్పందించిన పీవో అంకిత్ గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎస్ఎస్‌సి విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం

గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ దృష్ట్యా సోమవారం ఆ పాఠశాల ఆవరణలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, కందాలం రాములు సహకారంతో ఈ అల్పాహార కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు పదవ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న క్రమంలో వారికి అల్పాహారం అందించడం జరుగుతున్నదని, ఇందుకు సహకరిస్తున్న దాతలకు పాఠశాల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణారెడ్డి, రాములు, హెచ్ఎంలు ఫరూఖ్, నమ్మాళ్వార్‌స్వామి, ఉపాధ్యాయులు ధర్మనాయక్, పురుషోత్తం, సాంబయ్య, పాషామియా, రవీందర్, సంపత్, విలియమ్స్, వసంత, సారమ్మ, రవి పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు పిఎసిఎస్ చైర్మన్ పరామర్శ

గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



గూడూరు గ్రామపంచాయతి పరిధిలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి సోమవారం పరామర్శించారు. గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన రాహుల్‌గాంధీ సేవాసమితి మండల అధ్యక్షుడు జన్ను రాజు ఐదు రోజుల క్రితం మృతి చెందగా అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అదేవిధంగా పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన సీనియర్ పత్రికా విలేకరి సిహెచ్ సారంగబాబు సతీమణి శోభారాణి ఇటీవల మృతి చెందగా సారంగబాబును, కుటుంబ సభ్యులను పిఎసిఎస్ చైర్మన్ పరామర్శించారు. శోభారాణి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాల వారికి రూ.5వేల చొప్పున లింగారెడ్డి ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామితో పాటు నాయకులు ఎండి యాకుబ్‌పాషా, అమరేందర్‌రెడ్డి, కన్నెబోయిన వెంకన్న, చల్ల వెంకటరెడ్డి, అన్న వెంకన్న, హెచ్చు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ పదవి టిడిపికి ఇవ్వాలి

కేసముద్రం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని టిడిపి పార్టీకి కేటాయించాలని ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు ఎశబోయిన ఎల్లయ్య కోరారు. ఈమేరకు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్యతో కలిసి సోమవారం మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసి ఈ విషయాన్ని తెలియజేసి ఆయన సహకారం కోరినట్లు ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో మురళీనాయక్ గెలుపు కొరకు టిడిపి ఆధ్వర్యంలో కృషి చేయడం జరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మార్కెట్ చైర్మన్ పదవిని తమ పార్టీకే కేటాయించాలని, అది సాధ్యం కాని పరిస్థితిలో వైస్ చైర్మన్ పదవికైనా అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆ పార్టీ నాయకులు పలువురు ఉన్నారు.

# శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి విరాళం

పర్వతగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త


పర్వతగిరి మండలంలోని వడ్లకొండలో రంగనాయకుల స్వామిగుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణం కొరకు కురిమిళ్ల సావిత్రి-చంద్రయ్యల కుమారుడు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ గోపాలమిత్ర సూపర్‌వైజర్ రఘువీర్-ఉమారాణి దంపతులు తమవంతు సహాయంగా 51116 అక్షరాల యాభై ఒక వెయ్యి నూట పదహార్లు నగదు రూపకంగా అందించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఎల్లవేళలా చల్లగా చూడాలని కోరారు.

# రాజన్న ఆలయం భక్తజన సంద్రం

– మేడారం జాతర ఉండటంతో భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు

– భక్తుల రద్దీతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు

**వేములవాడ, ప్రభాతవార్త.** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో జనసంద్రంగా మారింది. ఈ నెలలో మేడారం జాతర ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో నిండిపోయాయి. భక్తులు ధర్మగుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో అభిషేకాలు రద్దు చేశారు. కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆర్జిత సేవలైన స్వామివారి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతాలు, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు 5గంటల సమయం పట్టింది. భక్తుల వాహనాలతో పార్కింగ్ ప్రదేశం నిండి పోయింది. దాదాపు 50వేల పైచిలుకు భక్తులు స్వామి వారిని దర్శించు కున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# 4.6 కేజీల గంజాయి పట్టివేత

## - నిందితులు అరెస్టు - ఎస్పీ రాహూల్‌హెగ్డే

మునగాల,ప్రభాతవార్త : మండల పరిధిలోని మొద్దులచెరువు వద్ద 4.6 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డా తెలిపారు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. పోలీసులకు అందిన సమాచారం మేరకు మండల పరిధిలోని మొద్దులచెరువు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాలోని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా తాము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డొంకరాయి దగ్గరలోని అంబద గ్రామంలో గంజాయిని తక్కువ ధర అయిన రూ.5వేలకు కొనుగోలు చేసి సూర్యాపేట చుట్టుపక్కల గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.1.15లక్షల విలువ చేస్తుందని అన్నారు. పట్టుబడిన వారిలో సూర్యాపేట మండలం కేసారం గ్రామానికి చెందిన మెంతబోయిన గణేష్, మోతె మండలం చివ్వెంల గ్రామానికి చెందిన జాకటి కార్తీక్, మోతె మండలం రావిపహాడ్ గ్రామానికి చెందిన ఎలుగు మహేష్‌లు ఉన్నారు. వీరి వద్ద నుండి గంజాయి, టీఎస్29 పీ7422 అనే నెంబర్ గల హీరో స్ప్లెండర్ ప్లస్, సీకే3ఎఫ్ఎన్2803216 నెంబర్ గల టీవీఎస్



స్కూటీ, 3 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక నిఘా ఉంచామని అన్నారు. ఎవరైనా తమ దృష్టికి తెచ్చినట్లు వారి వివరాలు గోప్యంగా ఉంచి గంజాయి సరఫరాపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గంజాయి పట్టుకున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రకాష్, సీఐ వీరరాఘవులు, ఎస్సై లోకేష్‌లు ఉన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహ స్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 7న మంత్రి ఉత్తమ్ రాక

### - ప్రాంతీయ వైద్యశాలలో వైద్య అధికారులతో సమీక్ష



హుజూర్‌నగర్ టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ పట్టణానికి ఈనెల 7న రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రానున్నారు. పట్టణంలో ప్రాంతీయ వైద్యశాల లో హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలు, ఇతర వైద ్యశాలల, సౌకర్యాలు, సేవలపై వైద్య సిబ్బందితో ఆయన ఉదయం 11గంటలకు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం ఆయన కోదాడలోని 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం కోసం ఆయన ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బేగంపేట విమానాశ్రయం నుంచి హుజూర్‌నగర్‌లోని ఫణిగిరిగట్టు వద్ద హెలిపాడ్ చేరుకొని ఈ కార్య క్రమాలలో పాల్గొంటారు.

# కేంద్రానికి ప్రాజెక్టులను అప్పగించడం ప్రభుత్వం చేతగాని తనం

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఫైర్

ధర్మల్‌ప్లాంట్ అపుతామంటూ..

మతితప్పి మాట్లాడుతున్న కోమటిరెడ్డిని జనాలు తరిమికొడతారు..

తెలంగాణకు శ్రీరామ రక్ష కెసిఆరే..




మిర్యాలగూడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : కాంగ్రెస్ క్యాబినెట్‌లో అంతా చేతగాని వారు మంత్రులుగా ఉన్నారని..ఇంతకాలం కాపాడుకుంటూ వచ్చిన ప్రాజెక్టులను కృష్ణ రివర్‌మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగించడం పరోక్షంగా అంధ్రాకు అధికారాన్ని కట్టబెట్టడమేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని టిఎన్‌అర్‌గార్డెన్స్‌లో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఅర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తల అత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమానికి అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ 9ఏళ్లుగా సాగర్ జలాలపై తెలంగాణ అధిపత్యం చెల్లాయించిందని, రైతులకు రెండు పంటలకు సాగునీటిని అందించిన ఘనత కెసిఅర్‌దేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పెత్తనమంతా కేంద్ర ప్రభుత్వానికి అప్పగించి తమ చేతగాని తనాన్ని నిరూపించుకున్నారన్నారు. కెసిఅర్‌పై లేనిపోని అంబడాలు మోపుతూ కాలం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం నిర్వాకం వలన ఎడమకాల్వ పరిధిలోని రైతాంగం పూర్తిగా నష్టపోయే దుస్థితి నెలకొందన్నారు. సాగర్ నీళ్ల కోసం కెసిఅర్ పోరాటం మొదలుపెడుతారన్నారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యదాద్రి ధర్మల్‌పవర్ ప్రాజెక్ట్‌ను అవుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్నాడని, దమ్ముంటే అపాలని సవాల్ విసిరారు. ప్రజలు ఊరికించి కొడుతారని హెచ్చరించారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసి దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపెట్టిన ఘనత కెసిఅర్‌దేనన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అబద్దాపు ప్రచారాలను నమ్మి బారాసాను ప్రజలు ఓడించారన్నారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ అ ఊసేలేకపోగా రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతామని బెదిరిస్తున్నారని, అరు గ్యారంటీల అమలు అతిగతిలేదని ఎద్దేవా చేశారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ తర్వలోనే పార్టీ కార్యాలయాన్ని కార్యకర్తలకు అందుబాటులో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి అందుబాటులో ఉండి కాపాడుకుంటామన్నారు. గతంలో లోపాలను సరిచేసుకొని పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. రాబోయే లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. అనంతరం తాజా మాజీలైన సర్పంచులకు, నామినెటెడ్ పోస్టుల చైర్మన్, వైస్‌చైర్మలను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీందర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, మాజీ రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిఅర్ఎస్ యువ నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, కరుణాకర్‌రెడ్డి, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, అయిల వెంకన్నగౌడ్, కో-అప్షన్ సభ్యులు మౌలాలీ, బిఅర్ఎస్‌వి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎండి షోయబ్, పునాటి లక్ష్మినారాయణ, వేణుగోపాల్‌రావు, వింజం శ్రీధర్, కరీం, సాధినేని శ్రీనివాస్‌రావు, కోటి, అయిల్ శ్రీను, చలికంటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.







## సర్వీసు రోడ్డును పరిశీలించిన జిల్లా ఎస్పీ





మునగాల, ప్రభాతవార్త : మునగాల మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న సర్వీసు రోడ్డును జిల్లా ఎస్పీ రాహూల్‌హెగ్డే సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సర్వీసు రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని, స్థానికులు తన దృష్టికి తీసుకురావడంతో ఈ జంక్షన్‌ను పరిశీలించినట్లు తెలిపారు. దీనిపై జీఎంఆర్ అధికారులను, రెవెన్యూ సిబ్బందితో మాట్లాడనున్నట్లు స్థానికులకు వివరాలను తెలిపారు. గతంలో సర్వీసు రోడ్డు అసంపూర్తిగా సత్వరమే చర్యలు తీసుకునే విధంగా తాను కృషి చేస్తానని చెప్పారు. మండల పరిధిలోని పలు బ్లాక్ స్వ్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట డీఎస్పీ ప్రకాష్, సీఐ వీరరాఘవులు, ఎస్సై లోకేష్‌యాదవ్ పాల్గొన్నారు.